SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303481

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టు ద్వారా	ఏజంటుద్వారా
సంవత్సర చందా	54—00	44—00
అర్ధ సంవత్సరం	27—00	22—00
3 మాసములు	13—50	11—00
వెల చందా	4—50	3—75

మే నేజరు,
ఆంధ్ర పత్రిక.

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
సంవత్సర చందా	20—80	26—0(
అర్ధ సంవత్సరం	10—40	13—0(
మూడు నెలలకు	5—20	6—50
విడి ప్రతి	0—40	

ఉదయం *** విజయవాడ మంగళవారం 24—11—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 230 6 పుటలు 12 పైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

బెంగాల్లో సామూహికహత్యలపై న్యాయవిచారణ: కేంద్రం నిర్ణయం

లోక్‌సభలో పంత్ ప్రకటన

వాయిదా తీర్మానాలు అనుమతించనందుకు నిరసనగా ఉభయకమ్యూనిస్టుసభ్యులవాకౌట్

న్యూఢిల్లీ, నవంబరు 23 : పశ్చిమబెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో గత వారం జరిగిన "బీభత్సకరమైన బహుళహత్యల"పై దర్యాప్తు జరపడానికి ఒక ప్రస్తుత న్యాయమూర్తి లేదా రిటైరయిన న్యాయమూర్తితో సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, దేశీయాంగ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ హత్యలపై ఈ వరకే ప్రారంభమైన దర్యాప్తులో సహాయ పడడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విజ్ఞప్తిపై కేంద్ర నేర పరిశోధక సంస్థ డైరెక్టర్ నేటి సాయంత్రం కలకత్తా వెడుతున్నారని ఆయన తెలిపారు.

అసహ్యకరమైన యీ హత్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నదని, దోషులను పట్టుకొనడానికి యావత్‌కృషి జరుగుతుందని, ఆయన చెప్పారు.

అతివాద కమ్యూనిస్టులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని మంత్రి ప్రకటన అనంతరం సభాపతి శ్రీ ధిల్లాన్ త్రోసివేశారు. వాస్తవాల విషయంలో వివాదం వున్నదని, ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని ఋజువు కాలేదని ఆయన అన్నారు.

ఆ పిమ్మట సభాపతి నిర్ణయం పట్ల నిరసనగా, శ్రీ ఎ. కె. గోపాలన్ నాయకత్వాన అతివాద కమ్యూనిస్టు సభ్యులు సభ నుంచి వెళ్ళిపోయారు.

నిర్ణయాన్ని మార్చవలసిందిగా శ్రీ హిరేన్ ముఖర్జీ సభాపతికి చేసిన విజ్ఞప్తి విఫలంకాగా మితవాద కమ్యూనిస్టులు కూడా సభనుంచి బయటకు వెళ్ళిపోయారు.

సభాపతి నిర్ణయం పశ్చిమబెంగాల్ ప్రజల పట్ల పార్లమెంటుకు శ్రద్ధ లేదన్న భావాన్ని కలుగజేస్తుందని, శ్రీ ముఖర్జీ అన్నారు. ఎవిమిది మృతదేహాలు కనిపించి వుండగా సరిపాలనా యంత్రాంగం విఫలమైందనడానికి సభాపతికి యింకా ఋజువేం కావాలి? అని ఆయన ప్రశ్నించారు.

ఎనిమిది హత్యలనేవి అక్కడ పరిస్థితికి ఒక వివరణ మాత్రమేనని, దర్యాప్తునకు నిర్ణయం జరిగినంత మాత్రాన ఆ పరిస్థితిపై పార్లమెంట్ చర్చ జరపవలసిన అవసరం లేకుండా పోదని శ్రీ ముఖర్జీ అన్నారు.

సభాపతి తమ నిర్ణయాన్ని ప్రకటించే ముందు శ్రీ వి. కె. కృష్ణమేనన్ (ఇండి) మాట్లాడుతూ, వాయిదా తీర్మానం పై చర్చ జరుగవలసిన అవసరాన్ని బలపర్చారు.

హత్యలకు పోలీసులు బాధ్యులని ఆరోపణలు చేయబడ్డవని శ్రీ పంత్ అన్నారు. ఈ ఆరోపణలను బలపర్చడానికి ఏరాంటి సాక్ష్యం లేదన్నారు.

సి. ఆర్. పి. సి. క్రింద జరుగుతున్నదర్యాప్తుతో పాటు దర్యాప్తు సంఘం చట్టం క్రింద కూడా దర్యాప్తు జరపాలా అన్న విషయంపై పశ్చిమబెంగాల్ గవర్నర్‌తో ప్రభుత్వం సంప్రదించిందని శ్రీ పంత్ అన్నారు.

ఈ చట్టం క్రింద దర్యాప్తు జరుపడం గురించి శంకలు వ్యక్తమయినప్పటికీ, విచిత్రమైన పరిస్థితుల్లో బహుళ హత్యలు జరిగినందున, ఒక సంఘాన్ని నియమించాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి ఒక ప్రస్తుత న్యాయమూర్తిని గాని, రిటైరయిన హైకోర్టు న్యాయమూర్తిని గాని యిందుకు నియమించాలని నిర్ణయించడం జరిగిందని ఆయన వివరించారు.

బొంబాయి, నవంబరు 23 : బొంబాయిలోను, జిల్లాలలోను సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు నేడు తిరిగి సామాన్యంగా పని చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 12 రోజుల సమ్మె అనంతరం, యీ రోజు తిరిగి పనులలోనికి వచ్చారు.

ఢిల్లీలో శుక్రవారం నాడు రాష్ట్రగవర్నర్ల సమావేశం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అధ్యక్షతను ప్రారంభమైనప్పుడు తీసిన ఫొటో

కౌలుదారీ చటం నుంచి దేవాలయాల మినహాయింపు

రాష్ట్రపతికి బదరీనాథ్ జియర్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 23 : కౌలుదారీ చట్టం, సంవత్సరపు చట్టంలో గరిష్ఠ పరిమితి నిబంధనలు దేశం అంతటిలో గల దేవాలయాలకు వర్తించకుండా మినహాయింపు చేయవలసిందిగా బదరీనాథ్‌కు చెందిన శ్రీ శ్రీమన్‌నారాయణ రామాను జియర్ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతికి ఇటీవల పంపిన ఒక లేఖలో శ్రీ జియర్‌పై విజ్ఞప్తి చేశారు. ఈ లేఖను అక్కడ విడుదల చేశారు.

దేవాలయాలు కోట్లాది భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలుగజేసేవి కనుక, ప్రభుత్వం ఘాటీ అన్నది, సంపదను తగ్గించకుండా వుండుట అవశ్యకం అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

డాకా, నవంబరు 23: తూర్పుపాకిస్తాన్‌లో ఉప్పెనవల్ల దెబ్బతిన్న ప్రాంతంలో మిగిలిన వారికి వస్త్రాల సరఫరాకై జీవును యివ్వలేకపోయినందున ఒక అధికారిని విధ్యారి వ్యవస్థదమపోయదల్ సభ్యులు కొట్టారు.

మద్య విసర్జనకు 10వేలమంది శపథం

నాగార్ కర్నూలులో

హైదరాబాద్, నవంబరు 23: ఇక్కడకు సుమారు 110 కిలోమీటర్ల దూరంలో గల నాగార్‌కర్నూలులో నిన్న రాత్రి జరిగిన తెలంగాణా మద్యవిసేధ ప్రధాన మహాసభలో తాగుడు విరమిస్తామని సుమారు 10 వేల మంది శపథం చేశారు.

సర్వోదయ నాయకుడు మునుపటి సేవాగ్రామ ఆశ్రమవాసి అయిన శ్రీ ప్రభాకర్, కొత్త కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ మహేంద్రనాథ్ ఏర్పాటు చేసిన ఈ మహాసభకు పరిసర గ్రామాలనుంచి సుమారు 20 వేల మంది స్త్రీ, పురుషులు హాజరైనారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యవిసేధోద్యమం నిర్వహించడానికి ఒక సంఘం నియమించబడింది. రాష్ట్రంలో మద్యనిషేధం ప్రవేశపెట్టవలసినదిగా కోరుతూ, మహాసభ ఒక తీర్మానం చేసింది.

—:o:—

పొలం తగాదాలో ముగ్గురి మృతి

తూర్పు గోదావరి జిల్లా గ్రామంలో సంఘటన

హైదరాబాద్, నవంబరు 23: నిన్న తూర్పుగోదావరి జిల్లాలోని ఒక గ్రామంలో వివాదాస్పదమైన ఒక పొలంలో కోతల సందర్భంగా జరిగిన కొట్లాటలో ముగ్గురు మరణించారని నేడిక్కడకు అందిన అధికారవార్తల్ల తెలుస్తున్నది.

ఒక పొలంలో కోతకొస్తున్న 23మందిపై మరి 23 మంది గుంపు దాడి చేశారని, ఒకరు అక్కడికక్కడే మరణించగా మరి ఇద్దరు తీవ్రంగా గాయాలతో, ఆసుపత్రిలో చేరుకుండగా దారిలో మరణించారని ఈ వార్త తెలుపుతున్నది.

తెలంగాణ సమస్యపై ప్రధానికి రాష్ట్ర ఎం. పి.ల భిన్న విజ్ఞప్తులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23: మాజీ మంత్రి శ్రీ వి. బి. రాజు ఆధ్వర్యాన తొమ్మిది మంది తెలంగాణా సభ్యులు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని నేడు ఢిల్లీలో కలుసుకుని తెలంగాణా సమస్యకు సత్వర పరిష్కారాన్ని కనుగొనాలని కోరినట్లు వర్తమానం వచ్చింది.

సిద్దిపేట ఉప ఎన్నికలలో ప్రజామితి అభ్యర్థి అత్యధిక సంఖ్యాక వోట్లతో విజయాన్ని సాధించిన దృష్ట్యా తెలంగాణాలోని ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని వచ్చునని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం సత్వరం ఆ ప్రాంత ప్రజలను తృప్తి పరచడానికి చర్య తీసుకోవలసిందని ఈ రాయబారవర్గంవారు ప్రధానిని కోరారు.

ఇందులో ఇద్దరు సభ్యులు పన్నెక్య ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణా అభ్యుదయం కొనసాగేట్లు చేయాలని సూచించగా, మరొక యిద్దరు సభ్యులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే తప్ప ప్రజలు శాంతించరని ప్రధానికి విన్నవించినట్లు తెలుస్తున్నది.

రాయబారవర్గం సభ్యులు తెలిపిన అభిప్రాయాలను ప్రధానమంత్రి సావధానంగా విన్నారని చెప్పబడుతున్నది.

ఆంధ్ర రాయబార వర్గం

కేంద్రప్రభుత్వం ఒకటి, రెండు ఉప ఎన్నికల ఫలితాలను చూసి తొందరపడి రాష్ట్ర విచ్ఛిత్తికి దారి తీసే చర్యలు ఏవీ తీసుకోకూడదని, ఉపఎన్నికలకు సార్వత్రిక ఎన్నికలకు ఉన్న వ్యత్యాసం గమనార్హమని దాదాపు 20 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని లేఖ కలుసుకుని విన్నవించారని తెలుస్తున్నది. ప్రధానమంత్రి అన్నమాత్ర ప్రజలాగ్రహాలు ఫలితాలు యింకా పూర్తిగా వెల్లడి కాలేదని, అభ్యుదయ కార్యక్రమాలు సరుకుగా సాగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్‌ను విభజించడానికి తొందరపడి ఏమైనా చర్యలు తీసుకుంటే భారతదేశమంతా కూడా చిన్నాభిన్నమయిపోతే పరిస్థితి ఏర్పడుతుందని, దేశభద్రతకుకూడా అది హితం కాదని ఆ రాయబారవర్గంవారు ప్రధానికి ఉపదేశించినట్లు తెలుస్తున్నది.

మధ్యవిసేధనకు నాగిరెడ్డి ప్రభృతుల దరఖాస్తు

హైకోర్టు న్యాయమూర్తుల నిర్ణయం వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23: అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ కె. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి కోర్టుధిక్కార నేరంచేశారన్న ఆరోపణపై పెట్టుకున్న దరఖాస్తును దాఖలుచేసుకోవాల్సింది, లేదిది తరువాత చెబుతామని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ కె. వి. ఎల్. నరసింహం, శ్రీ పల్లారి పార్థసారథి ఛాళ తెలియజేశారు.

శ్రీ నాగిరెడ్డి న్యాయమూర్తుల ఎదుట వాదిస్తూ తమపైన ప్రభుత్వాన్ని క్రూరదోయడానికి కుట్ర చేశామనే ఆరోపణ ప్రత్యేక మేజిస్ట్రేటు ఎదుట విచారణలో వున్నదని మరికొందరిపై కూడా ఈ ఆరోపణ వున్నదని తెలియజేశారు. 1970 ఏప్రిల్ 22వ తేదీన తమపై నేరారోపణ పత్రం దాఖలు చేయబడిందని, ప్రత్యేక మేజిస్ట్రేటు ఎదుట సెప్టెంబరు 24 నుంచి విచారణ ప్రారంభమైనదని ఇద్దరు సాక్షులు విచారింపబడ్డారని, ఇంకా విచారణ జరుగు తోందని శ్రీ నాగిరెడ్డి తెలియజేశారు.

పత్రికలలో ప్రచురింపబడిన వార్తలను శ్రీ నాగిరెడ్డి ఉదహరిస్తూ, 1969 డిశంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన ఒక పత్రిక విలేఖరుల సమావేశంలో ప్రస్తుతానికి కొన్ని ప్రాంతాలలోని సాగుతున్నటువంటి అరాచకత్వాన్ని రాష్ట్రమంతా వ్యాపింప జేయడానికి కుట్ర చేస్తున్న సందర్భంలో తొమ్మిదు గురు ఆంధ్రనక్సలైట్‌లను పోలీసులు పట్టుకున్నారని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రి తెలిపారన్నారు. పట్టుకున్న కాగితాలలో వాళ్ళు పెద్ద పెట్టున అల్లరు సాగించడానికి పథకం వేసుకున్నట్లు తేలిందన్నారు. కుట్రచేశారనేటువంటి నిర్ణయానికి మంత్రివచ్చినప్పుడు న్యాయస్థానంవరకు పోవలసిన అవసరమేమున్నదని, మంత్రి నిరంకుశంగా వ్యవహరించవచ్చునని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

ఈ ఏడాది సెప్టెంబరులో అనంతపురంలో మంత్రి మాట్లాడుతూ దవుల్యవ్యవహారాలలో సంబంధమున్న శ్రీ నాగిరెడ్డి వదలుకున్నట్లయితే సాయుధ పోరాట్నాన్ని విరమించినట్లయితే వదలి వెడతామని ప్రకటన చేశారన్నారు. ఈ విధంగా కూడా తాము దవుల్యవ్యవహారాలలో సంబంధం కలిగి వున్నటువంటి నిర్ణయానికి మంత్రి వచ్చారని, అలాంటప్పుడు న్యాయస్థానాలలో ఋజువు ప్రశ్న లేకుండా చేశారని అన్నారు. ఇటువంటి ప్రకటనలవల్ల న్యాయస్థానముయొక్క ప్రతిష్ఠ తగ్గించినవారవుతున్నారని, ఇది కోర్టుధిక్కార నేరమేగాక, అధికార దుర్వినియోగం కూడా అవుతుందని ఆయన తెలిపారు.

మంత్రికి ఆపాదించిన మాటలు

(మిగతా 5 వ కాలంలో

వ్యోమగాములు పార్లమెంటుకు రాక

సభ్యుల హర్షధ్వానాలు

న్యూఢిల్లీ, నవంబరు 23 : అమెరికన్ వ్యోమగాములు నీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్, చార్లెస్ కోనార్డ్ నేటి ఉదయం లోక్‌సభకు, రాజ్యసభకు వచ్చినప్పుడు ఉభయ సభలలోని సభ్యులు నిలబడి హర్షధ్వానాలు చేశారు.

వ్యోమగాములు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యతో కలసి ఉభయ సభలలోను కొంతసేపు సభా కార్యక్రమాలను తిలకించారు.

లోక్‌సభలో సభాపతి శ్రీ ధిల్లాన్ వ్యోమగాములకు స్వాగతం చెపుతూ, వారి ద్వారా చంద్రునితో మనకు తొలి సంబంధం ఏర్పడిందన్నారు.

రాజ్యసభలో కొందరు సభ్యులు ప్రముఖుల గాలరీవద్దకు వెళ్లి, వ్యోమగాములతో కరచాలనం చేశారు.

చంద్రశిలల నమూనాను సభవారికి నిదేదిస్తారా అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగినప్పుడు సభ్యులతో వ్యోమగాములు కూడా నవ్వును పంచుకున్నారు.

వచ్చేసారి మిమ్మల్నివారు చంద్రునివద్దకు తీసుకు వెళ్లినా తమ కభ్యంతరంలేదని సభాపతి అన్నారు.

సభాపతితోపాటు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కూడా వ్యోమగాములకు జోహార్లు అర్పించారు.

—:o:—

హైదరాబాద్, నవంబరు 3 : ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 25 వ తేదీన హనుమకొండ వెడతారు. రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

రాష్ట్రపతికి వైద్యశాలలో ఆయుర్వేద చికిత్స

కొట్టకాల్, నవంబరు 23 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కిళ్ళనొప్పులకు ఇక్కడి ఆర్య వైద్యశాలలో ప్రత్యేక ఆయుర్వేద చికిత్స నిమిత్తం నేడు యీ గ్రామానికి వచ్చారు. ఆయన ఇక్కడి సుమారు నెల రోజులు ఉంటారు.

గత పదేళ్లుగా రెండేళ్ల కొకమారు తాము యీ చికిత్స పొందుతున్నట్లు రాష్ట్రపతి తెలిపారు.

వైద్యశాలకు వచ్చిన తర్వాత కొంత సేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం రాష్ట్రపతిని వైద్యశాల ప్రధాన వైద్యుడు పరీక్ష చేశారు.

చికిత్స రేపటి నుంచి ప్రారంభం కాగలదని తెలుస్తోంది.

శ్రీ గిరి యీ వైద్యశాలలో రెండేళ్ల క్రితం స్వల్పమైన కీళ్ల నొప్పికి యిలాంటి చికిత్సనే పొందారు.

శ్రీ పి. కె. వారియర్, శ్రీ ఎస్. వారియర్‌ల నాయకత్వాన ఆయుర్వేద నిపుణుల బృందం యీ చికిత్స చేస్తుంది.

శ్రీ గిరి వెంట ఆయన కుమారుడు శ్రీ శంకర్ గిరి, ఆయన సిబ్బంది వచ్చారు.

శ్రీ గిరి కొట్టకాల్‌లో సుమారు నెలరోజులు ఉంటారు. ఆ సమయంలో ఆయన వైద్యశాలకు చెందిన కైలాస మందిరంలో ఉంటారు.

ఈ గ్రామంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి, ఆయన సిబ్బంది ఉండే మందిర్ వద్దను, ఇతర బంగళాల వద్దను ప్రత్యేక సౌకర్యాలు కలుగజేశారు.

ఆర్యవైద్యశాలనిర్వాహక రాష్ట్రపతికి వైద్యశాల మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి. కె. వారియర్, ప్రధానవైద్యులు శ్రీ ఎస్. వారియర్, ఇతర అధికార, అనధికార ప్రముఖులు స్వాగతం పలికారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఆయనతోటి వారం నేటి మధ్యాహ్నం 12.30 గంటలకు ఇక్కడికి చేరారు. అంతకు ముందు కోయంబత్తూరు నుంచి హెలికాప్టర్‌లో మల్లపురం వచ్చారు. మల్లపురంకు 12 మైళ్ళ దూరంలోని కొట్టకల్‌లో గల ఆర్యవైద్యశాలలో కీళ్ల నొప్పికి 25 రోజులపాటు చికిత్స పొందుతారు. మల్లపురంనుంచి శ్రీ గిరికారులో ఇక్కడికి చేరారు.

రాష్ట్రపతికి మలపురంలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. కె. మేనన్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

అంతకు ముందు రాష్ట్రపతి ప్రత్యేక వైమానిక దళ విమానంలో ఢిల్లీ నుంచి కోయంబత్తూరు చేరారు. కోయంబత్తూరు నుంచి హెలికాప్టర్‌లో మలపురం వచ్చారు.

శ్రీ గిరి కోయంబత్తూరులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 25 రోజులపాటు కొట్టకల్‌లో తాము పూర్తి విశ్రాంతి తీసుకోగలమనీ, అప్పుడు పదేళ్లు తక్కువ వయసుగల వారిగా కనిపించగలమనీ, మరో ఇరవై ఏళ్లు కష్టించి పని చేయగలమనీ అన్నారు. తాము పూర్తి ఆరోగ్యంగా ఉన్నామనీ, ఆయుర్వేద చికిత్స, పండులు పంచినవీ, ఆరోగ్యం మెరుగు పరచుకోవడానికి ఈ తాము చికిత్స పొందుతున్నామనీ చెప్పారు.

ఈ ప్రత్యేక ఆయుర్వేద చికిత్సను తాము గత పదేళ్లనుంచి రెండేళ్లకు ఒకసారు పొందుతున్నామని చెప్పారు.

ఢిల్లీకి తిరిగివెళ్లిన తర్వాత తమకు విరామంలేని కార్యక్రమం వుండబట్టనని ఆయన చెప్పారు.

మలపురం ఎం. పి. (గౌండ్) వద్ద రాష్ట్రపతికి స్వాగతం ఇవ్వడానికి అనేకమంది చేరారు. ఈ (గౌండ్)మన్నూ రాష్ట్రపతి కారులో వెళ్ళి, ప్రజల అభినందనలను అందుకున్నారు.

మలపురంనుంచి కొట్టకాల్‌కు గల 15కిలోమీటర్ల రోడ్డు పొడవునా గల గ్రామాలలో వందలాదిమంది ప్రజలు రాష్ట్రపతి రాగానే హర్షధ్వానాలు చేశారు.

తిరువేంద్రంలో బాలల ప్రార్థనలు

తిరువేంద్రంలోని శిశు నికేతన్ పిల్లలు తమ పాఠశాలకు సమీపంలో గల ఒక ఆలయంలో రాష్ట్రపతి శ్రీ గిరి ఆరోగ్యానికి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ఈ ఆలయం నుంచి పిల్లలు రాష్ట్రపతికి ప్రసాదం కూడా పంపారు.

ప్రధానమంత్రిపై కోర్టు ధిక్కారనేరం

మాజీ సంస్థానాధీశుల కేసు తేలేవరకు వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 23: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిపై కోర్టు ధిక్కార నేరంపై విచారణను మాజీ సంస్థానాధీశుల కేసులో తీర్పు వెలువడేవరకు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

ప్రధానమంత్రిపై ఒక పత్రికా రచయిత శ్రీ పి. ఎన్. లక్ష్మణ్‌పాల్ కోర్టు ధిక్కారం కేసు పెట్టారు.

సి. వి. రామన్‌కు పార్లమెంట్ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబరు 23 : విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ సి. వి. రామన్‌కు నేడు పార్లమెంట్ జోహార్లర్పించింది.

భారతీయ శాస్త్రవేత్తలకు గురువులుల్యుడైన డాక్టర్ సి. వి. రామన్ ప్రతిభా పుత్రున్నతను ప్రశంసిస్తూ, రాజ్యసభలో సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పఠక్, లోక్‌సభలో సభాపతి శ్రీ ధిల్లాన్ జోహార్లర్పించారు.

డాక్టర్ రామన్ మృతిట్ల గౌరవసూచకంగా ఉభయ సభల సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు.

రాజ్యసభలో సభాధ్యక్షుడు శ్రీ పఠక్ మాట్లాడుతూ, డాక్టర్ సి. వి. రామన్ మృతి వల్ల భారత్‌కు, ప్రపంచానికి తీరని లోటు ఏర్పడిందని అన్నారు.

ఆరు దశాబ్దాలుగా డాక్టర్ సి. వి. రామన్ భారత్ విజ్ఞానశాస్త్ర రంగానికి గురుతుల్యుడుగా వుండున్నారని, కాంతి, ధ్వని, వర్ణాలు, దృష్టికి సంబంధించిన వనికి, పరిశోధకుడు ఆయన తమను అంకితం చేసుకున్నారని శ్రీ పఠక్ చెప్పారు. గొప్పశాస్త్రవేత్తగానేగాక, తన గొప్ప హృదయంలోకూడా ఆయన ప్రజలను ఆకట్టుకున్నారని శ్రీ పఠక్ తెలిపారు.

(4వ కాలం తిరువాయి)

షెడ్యూలు పరులకు ప్రత్యేక గృహ నిర్మాణ పథకం

రాష్ట్ర ప్రభుత్వం పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23: షెడ్యూల్డు కులాలు, జాతులకు ప్రత్యేక గృహనిర్మాణ సంస్థ ఏర్పాటు చేసే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో కలదని ఇక్కడి తెలియవచ్చింది.

ఇటువంటి సంస్థ మైసూరులో వున్నది దాని నిర్వహణ స్థితిని పరిశీలించి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బృందం ఈ ప్రతిపాదన చేసింది.

ఈ బృందం సమర్పించిన నివేదిక ప్రకారం రాష్ట్రానికి సూచించిన ఈ సంస్థకు పెట్టుబడి కోటి రూపాయల మేరకు ఉంటుంది. రాష్ట్రంలో 49 లక్షలమంది షెడ్యూల్డు కులాలవారు, ఒక లక్షా పదిహేడు మంది షెడ్యూల్డు జాతులవారు వున్నారు. గిరిజనులు జాతులవారు 20 లక్షల మందిదాకా వుంటారు.

ఈ సభకు కింద తాలూకా స్థాయి ప్రాధమిక సహకార సంఘాలు నిర్వాహణ చేస్తాయి. సంస్థ ద్వారా షెడ్యూల్డు కులాలు, జాతులవారు గృహనిర్మాణానికి 1500 నుంచి 3 వేల రూపాయల వరకు ఋణం పొందుకొనవచ్చు. ఈ వర్గంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఇండస్ట్రియల్ స్థలాలు మంజూరు చేస్తున్నది.

తిరువూరు ఉపఎన్నికలో కొత్తకాంగ్రెసు అభ్యర్థి గెలుపు

హైదరాబాదు, నవంబరు 23 : తిరువూరు నియోజక వర్గంలో కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కోట రామయ్య దాదాపు 20 వేల వోట్ల అధిక్యతతో ఎన్నికైనారు.

కొత్త కాంగ్రెసు అభ్యర్థి ఆసారి దాదాపు 20 వేల వోట్ల అధిక్యతతో నెగ్గగా 1967లో శ్రీ వేముల కూర్మయ్య కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసినప్పుడు కమ్యూనిస్టు అభ్యర్థి పై దాదాపు పది వేల వోట్ల అధిక్యతతో నెగ్గారు. శ్రీ వేముల కూర్మయ్య మృతి వల్ల నిర్వహించిన ఉపఎన్నికలో శ్రీ కూర్మయ్య కుమారుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వోడిపోయారు. తిరువూరు కాంగ్రెసు బలపరచినదని తెలుస్తున్నది. ప్రతిపక్షాల శ్రీ కూర్మయ్యతో పోటీ చేసిన కమ్యూనిస్టు పక్షం అభ్యర్థి శ్రీ కుమార్ వంటివి తమపార్టీ స్వతంత్రంగానే పోటీచేసి ఆసారికూడా వోడిపోయారు. స్వతంత్రంగా పోటీ చేసిన శ్రీ పైడికుక్కల పరాజయానికూడా పోటీచేసి వోడిపోయిన అభ్యర్థులే ఉన్నారు.

తిరువూరు నియోజకవర్గంలో కొత్త కాంగ్రెసు అభ్యర్థికి అత్యధిక సంఖ్యాక వోట్లతో నెగ్గించి కాంగ్రెసు నెలువును దిగ్విజయపరచిన నియోజకవర్గం వోటర్లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వారు హర్షిస్తున్నారని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థి విజయానికి తోడ్పడిన కార్యకర్తలకు ప్రజలకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

వోట్ల వివరాలు : శ్రీ కోట రామయ్య (కాం) 30749 వోట్లు.
శ్రీ వీరయ్య (ఇం) 9008.
శ్రీ వేముల వెంకటరావు (ఇం) 7542
శ్రీ పైడికుక్కల కోటేశ్వరరావు (ఇం) 246
నియోజక వర్గంలో 76 శాతం వోటర్లలో 47545 వోటర్లు ఎన్నికలో పాల్గొన్నారు.

నెల్లూరు, నవంబరు 23 : నక్సలైట్ ఉద్యమంలో అక్కడక్కడ ఆంధ్ర రాష్ట్రంనుంచి వందలాదిమంది పశ్చిమ బెంగాల్‌కు వెళ్లారని జస్టిస్ గోపాలమంత్రి శ్రీ దామోదరలాల్ వ్యాస్ చెప్పారు.

రాజస్థాన్ నేరనిరోధక సర్టిఫికెట్లు త్రోసివేయాలని రాష్ట్ర శాసన సభలో ప్రతిపాదించబడిన ప్రతిపత్తి తీర్మానాలకు శ్రీ వ్యాస్ జవాబిస్తూ, ఇందులో సరుకుపై సరియైన సమాధానాలు యివ్వలేదు.

ఈ తీర్మానాన్ని 74—33 వోట్ల నేడాతో శాసన సభ నిరాకరించింది.

ఎండోమెంట్సు శాఖ కమిషనరువారి కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ - హైదరాబాదు.

Notice application in C. No c 5/70490/70 Dated 15-11 1970

1966 సం. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్సు చట్టము 17 సెక్ 5 74 (1) నిబంధన క్రింద నోటీసు:—

కర్నూలుజిల్లా, నందికొట్కూరు తాలూకా, శ్రీశైలం (గ్రామం) శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి ఆలయపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఈ క్రింది షెడ్యూలులో తెలియపర్చిన మరియు స. నెం. 289లో గల యె. 1—00 సెంట్ల విస్తీర్ణముగల భూమిని విక్రయించుటకుగాను దరకాస్తు చేసినారు గాన యీ వ్యవహారములో ఆసక్తియున్న వ్యక్తులు తమ ఆక్షేపణలు లేదా సలహాలను వ్రాతపూర్వకముగా యీ కార్యాలయమునకు 31—12—1970 తేదీలోగా అందునట్లు పంపవలసిందిగా యిందుమూలంగా తెలియపర్చడమైనది.

ఈ వ్యవహారమును గూర్చి 5—1—1971 తేది మ. 2 గంటలకు హైదరాబాద్, నాంపల్లిలోగల కార్యాలయములో బాయింటు కమిషనరువారు విచారణ చేయుదురు.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారముయొక్క తరహా : బహిరంగ వేలములో భూమి విక్రయము.

(బి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన సరిచ్చిన వివరములు అనగా సర్వే నెంబరు, విస్తీర్ణము మరియు మునిసిపల్ సరిహద్దులలో వుంటే వార్డు నెంబరు, ఇంటినెంబరు వగైరా.

షెడ్యూలు భూమివున్న గ్రామం, టవున్	స.నెం	విస్తీర్ణము	సరిహద్దులు
మురికివూడి (గ్రామం) నరసరావుపేట తాలూకా గుంటూరు జిల్లా (మెట్టభూమి)	289	యె. సెం 1—00	తూర్పు : కె. లక్ష్మయ్య. దక్షిణం : కె. తిరుపతిరాయుడు. పశ్చిమం : రెడ్డు పారంబోకు. ఉత్తరం : భద్రావలం. సీతారామచంద్ర స్వామి ఆలయపు భూములు.

(సి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన ఆస్తులపై లాండ్ రెవెన్యూ, సెస్సు, క్విట్‌రెంట్, గ్రౌండ్ ప్రాపర్టీటాక్సు వగైరాలవల్ల మదింపు చేసిన రెవెన్యూ రు. 6—70 పైసలు.

(డి) సదరు ఆస్తులకు గల లావాదేవీలకు లోబడి—ఏమీలేవు.

(ఇ) ఈ వ్యవహారము అమ్మకమునకు అయితే ఆశించదగిన సుమారు క్రయ ధర ధర రు. 5000/—.

(కమిషనరువారి ఉత్తర్వుతో)

(సం) కె. వి. దేశాయ్,
అసిస్టెంట్ కమిషనరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు శాఖ
(కృష్ణా—గోదావరి డెయిన్‌జీ పథకము)
టెండరు నోటీసు నెం. 17

ఈ క్రింద వివరించిన పనులకు క్లాస్—I, క్లాస్—II, క్లాస్—III రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండియు ప్రభుత్వగల కంట్రాక్టింగ్ ఫారములనుండియు సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డెయినేజి సర్కిల్, విజయవాడ—2 వారిచే వారి ఆఫీసు నందు ఎడి ఎడిగా సీలువేసిన టెండర్లు తేదీ 18—12—70 సా. 3—30 గంటలవరకు అందుకొనబడి, అదే దినము సా. 4—00 గంటలకు తెరువబడును.

పనుల పేరు	పని వివరము	సుమారు అంచనా విలువ	టెండరు ఫారము వెల	ఇ.ఎం.డి.	టెండరు పెట్టుటకు కావలసిన కాలము
I. కృష్ణాజిల్లా, దివి తాలూకా, రత్నకోడ్ అభివృద్ధి పనులు.		రూ.	6	రు.	10—30
1. కి.మీ.	కి.ఎం. 0.0 నుండి 3.6 వరకు	9,528	32	నెలలు	
2. „	కి.ఎం. 3.6 నుండి 9.6 వరకు	11,025	32	„	„
3. „	కి.ఎం. 9.6 నుండి 12,4 వరకు	4,915	32	„	„
4. „	కి.ఎం. 12.4 నుండి 18.9 వరకు	7,675	32	„	„
5. „	కి.ఎం. 18.9 నుండి 24.4 వరకు	3,205	32	„	„
II.	కొత్త కొమ్మనమోలు డ్రెయిన్‌నకు అభివృద్ధి పనులు [రత్నకోడ్ డ్రెయినుకు సంబంధించినది] దివి తాలూకా కృష్ణా జిల్లా కి.ఎం. 0.0 నుండి 5.0 వరకు	3,170	32	„	„
III.	నీరవ్ అలుగు డ్రెయిన్‌నకు అభివృద్ధి పనులు [రత్నకోడు డ్రెయినునకు సంబంధించినది] దివి తాలూకా కృష్ణా జిల్లా కి.ఎం. 0.0నుండి 5.1 వరకు	1,500	32	„	„
IV.	కి.మీ. డ్రెయిన్‌నకు అభివృద్ధి పనులు [రత్నకోడ్ డ్రెయిన్‌నకు సంబంధించినది] దివి తాలూకా, కృష్ణాజిల్లా కి.ఎం. 0.0 నుండి 6.4 వరకు.	1,500	32	„	„
V.	ఉప్పు కాలువ డ్రెయిన్‌కు అభివృద్ధి పనులు దివి తాలూకా, కృష్ణాజిల్లా.				
ఎ)	కి.మీ. కి.ఎం. 0.0 నుండి 7.6వరకు	6,100	32	„	„
బి)	కి.మీ. కి.ఎం. 7.6నుండి13.8వరకు	3,520	32	„	„
VI.	మంగళేరు డ్రెయినునకు అభివృద్ధి పనులు, దివి తాలూకా, కృష్ణాజిల్లా కి.ఎం. 0.0 నుండి 10.6 వరకు	6,100	32	„	„
VII.	పేకేరు కాల్వ డ్రెయిన్ అభివృద్ధి పనులు. దివి తాలూకా. కృష్ణాజిల్లా కి.ఎం. 0.0 నుండి 3.2 వరకు.	1,775	32	„	„
VIII.	కింగనకోడు డ్రెయినునకు అభివృద్ధి పనులు, దివి తాలూకా. కృష్ణాజిల్లా కి.ఎం. 0.0 నుండి 9.1 వరకు	4.925	32	„	„
IX	కొత్త ఎరలి డ్రెయినునకు అభివృద్ధి పనులు దివి తాలూకా, కృష్ణాజిల్లా కి.ఎం. 0.0 నుండి 7.5 వరకు.	4.750	32	„	„

2. టెండరు షెడ్యూళ్లకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది 11.12.1970

3. సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డ్రెయినేజి సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుండి, తేది 8.12.70 మొదలు 15.12.70 వరకు ఉ. 10—30 మరియు సా. 5 గంటల మధ్య టెండరు ఫారములు అమ్మకమునకు లభించును.

4. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఖజానాలో "P. W. D. HI Other remittences"గా అను ఖాతాకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, బుడమేరు డివిజన్, విజయవాడ వారికి చెల్లించబడేట్లు జమకట్టి పొందిన చలానా, టెండరు షెడ్యూళ్ళ కొనుటకై పంపబడు దరఖాస్తునకు జతపరిచి పంపవలెను. పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్ళు పంపగోరువారు, టెండరు ఖరీదులోకూడా అదనంగా రు. 2—25 ఖజానాలో చెల్లించవలెను. పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్ళు పంపబడినప్పుడు అవి కనపడకుండా పోయినవనూ, ఆలస్యంగా చేరినూ, అందు యీ క్రింది సంతకముదారు యెట్టి బాధ్యతయు వహింపరు.

5. ఏ కారణములను వివరింపకనే, సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డ్రెయినేజి సర్కిల్, విజయవాడవారు యే టెండరుగాని లేక అన్ని టెండర్లనూ గాని తోసివేయుటకు హక్కును రిజర్వు చేసికొనియున్నారు.

6. ఏ పనికైనా ఎర్నెస్టు డిపాజిట్టు మొత్తము రు. 10,000 [పదివేల రూపాయలు] కు పైబడిన యెడల రు. 10,000 ల వరకు చెల్లించవలసిన డిపాజిట్ రొక్కముగా ట్రెజరీ చలానా రూపంలో వుంటూ, రు. 10000లకు పైబడిన విలువ మొత్తం ట్రెజరీ చలానా రూపంలో చెల్లించవచ్చు. లేదా బ్యాంకి గ్యారంటీగా కూడా ఉంటవచ్చు.

స్పెషల్ డ్రెయినేజి సర్కిల్,
విజయవాడ—2.
తేది 14—11—70

ఎం. ఎల్. స్వామి
సూపరింటెండింగ్ ఇంజినీరు I/C

కవితాపరంగా తిరుపతి వేంకట కవుల ప్రశంస
కాకినాడలో శతజయంతిసభ

కాకినాడ, నవంబరు 23 : నాటకం దృష్టిలో పరిశీలిస్తే సరజాడ, నవల దృష్టిలో తలిస్తే కందుకూరి, కవితా దృష్టిలో గమనిస్తే తిరుపతి వేంకటేశ్వరుల యుగం అని పిలువవచ్చునని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్ర శాఖ అధ్యక్షులు డాక్టరు దినాకర్ల వెంకటావధాని యిటీవల యిక్కడ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యాన తిరుపతి వెంకట కవుల శత వార్షిక జయంతి సభ జరిగింది.

పదకు ప్రభుత్వ వి. ఆర్. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ అయ్యంకి వెంకట చలపతిరావు అధ్యక్షత వహించారు.

సాహితీ సమాన్వయ కార్యదర్శి శ్రీ జ్ఞానానందకవి అహూతులకు స్వాగతం చెప్పారు.

నేటికిఖరువదిసంవత్సరాలముందుగాజన్మించి కవులుగా చలామణి అవుతున్న వారంతా తిరుపతి వెంకట కవుల శిష్యులనడంలో సందేహం లేదని శ్రీ వెంకటావధాని తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

బుద్ధ చరిత్ర ప్రశస్తి పై పదిగా పేర్కొన్నారు. ప్రసన్నమైన కవిత అని అన్నారు.

శ్రీయుతులు బులుసు వెంకటేశ్వర్లు, చెళ్లపిళ్ల సీతారామమూర్తి, ఎస్. వెంకటస్వామి నాయుడు, శ్రీ భాష్యం అప్పలాచార్యులు, ఆర్. వీరాంబరావారి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పి. వి. కృష్ణారావు వందన సమర్పణ చేశారు.



ఉపముఖ్యమంత్రి శ్రీ జి. వి. నరసింగరావు ఈ నెల 14 న అల్వాల్ (హైదరాబాద్)లో బాలల సదనానికి ప్రారంభోత్సవం చేసినప్పుడు తీసిన ఈ చిత్రంలో మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్యను కూడా చూడవచ్చు.

అమ్మకము

తాడేపల్లిగూడెంలో కాలువక్కన గ్రాండ్ ట్రంక్‌రోడ్డును చేర్చి శ్రీ కన్యకా పరమేశ్వరీ సత్రమునకు తూర్పుగా, సుమారు 800 చ.గ.ల స్థలము అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది. వివరములకు : డి. క్రిష్ణారావు, న్యూస్ ఏజంటు, తాడేపల్లిగూడెం.

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

సికిందరాబాదు ఏ. డి. సి. సెంటరు మరియు ఇ. ఎం. ఇ. సెంటరులకు (పరిఫిక్ పైప్) స్విమ్మింగ్ పూల్సుకు వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంటులను డిజైన్‌చేసి, సరఫరా చేసి, బిగించి, పని చేయించుటకు టెండరు ఫారములు జారీచేయుటకై 30—11—70 తేదీవరకు దరఖాస్తులను చీఫ్‌ఇంజినీర్, సదర్న్ జోన్, పోర్టు సెంట్ జార్జి, మద్రాసు—9 వారు కోరుతున్నారు. అంచనావిలువ రు 3.50 లక్షలు. ఇతర వివరములకు 25—11—70 తేది ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడవచ్చును.

davp 683(805/70

శ్రీ వెంకటరమణా & కో.,
(రిజిస్టర్డ్) ఫోన్ నెం. 409
శ్రీరామపురం, భీమవరం, వె.గో.జిల్లా, ఆం.ప్ర

సాహిత్యపు పోటీ నెం.1, కీ సొల్యూషన్

1. పావనము, 2 పనులు, 3 అడవిలో 4, దానమే. 5. ఇతరుల 6 హితులు 7. భూదానము 8. దుర్మార్గునితో. పై వాక్యములు 1. ప్రహసనములు, (గ్రంథకర్త, చిలకమర్తి లక్ష్మీనరసింహము, 2. హితోపదేశం—ప్రస్తావికా మిత్రలాభముల సులభ టీకా తాత్పర్యము. ప్రసాద్ పబ్లికేషన్సు — మచిలీపట్టణము, 3. వచన భారతము. ఆనుశాసనిక పర్వము. కొండుపల్లి వీరవెంకయ్య అండ్‌సన్సు, రాజమండ్రి, అనుమూడు గ్రంథముల నుండి గ్రహింపబడినవి. సాహిత్యపు పోటీ నెం. 2లో రూ. 10,000లు గెలుపు పొందండి.ఎక్కువ ఎంట్రీలు పంపినవారికికూడా బహుమతి ప్రత్యేకాకర్షణ. ఆధారములు 9—12—70ప తేదీ ఆంధ్రప్రభవారపత్రికలోను 11-12-70ప తేదీ ఆంధ్రపత్రికలోను ప్రకటింపబడును. లేదా 20 పైసలు పోస్టల్ స్టాంపులు పంపండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పి డ్ల్యు డి పార్టుమెంటు
టెండరు నోటీసు

సీలు చేయబడిన టెండర్లు ఈ దిగువ వ్రాయబడిన కర్మాగార పరికరములను సప్లయి చేయుటకు మెకానికల్ మరియు డ్రెడ్జింగు సూపరింటెండెంటు, స్టేటు పోర్టు ఆఫీసు, ఆంధ్రప్రదేశ్, కాకినాడవారిచే 30-12-1970 మధ్యాహ్నము 3.00 గంటలవరకు తీసుకొనబడును.

1. డీసెలుపంపింగ్ సెట్టు 20 H. P. సముద్రపు నీటిని తోడుటకు.
2. డీసెలు పంపింగ్ సెట్టు 10 H.P. సముద్రపు నీటిని తోడుటకు.
3. మోటారు జనరేటరు వెల్డింగు సెట్టు 300 Amps కెపాసిటి.
4. డీసెలు వెల్డింగు ప్లాంటు 300 Amps కెపాసిటి చక్రములపై అమర్చబడినది.

సంగ్రహ వివరములు టెండరు షెడ్యూలులో వివరించబడినది. టెండరు షెడ్యూలు దరఖాస్తుల జతను రు. 2.06 పై. [రెండు రూపాయలు ఆరు పైసలు మాత్రము] మనీ ఆర్డరు ద్వారా పంపింపి మెకానికలు మరియు డ్రెడ్జింగు సూపరింటెండెంటు, స్టేటు పోర్టుఆఫీసు, ఆంధ్రప్రదేశ్, కాకినాడ వారి నుండి పొందవచ్చును.

జె. రంగనాయకులు,
మెకానికలు మరియు డ్రెడ్జింగు సూపరింటెండెంటు.
స్టేటు పోర్టు ఆఫీసు, ఆంధ్రప్రదేశ్, కాకినాడ.

గినీతి సమితి ప్రతినిధివర్గం
భద్రతామండలి నిర్ణయం: పరిస్థితి విషమంగా వున్నదని ఉథాంట్ ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 23

ఆఫ్రికా ఖండపు భాగంలో వున్న గినీపై ఆదివారం ఉదయం పోర్చుగీస్ దళాలు దురాక్రమణ జరిపాయి. గినీలో పరిస్థితిని స్వయంగా పరిశీలించి నివేదిక అందజేయడానికి సమితి నుంచి ప్రత్యేక ప్రతినిధివర్గాన్ని వెంటనే పంపాలని భద్రతా మండలి నిర్ణయించింది.

గినీ అభ్యర్థనపై భద్రతా మండలి నిన్న రాత్రి అత్యవసర సమావేశం జరిపింది.

తమ దేశంలో ప్రవేశించిన పోర్చుగీస్ కిరాయి దళాలను అణచివేయడానికి సమితి దళాలను సహాయంగా పంపాలని కూడా గినీ ప్రతినిధి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు విజ్ఞప్తి చేశారు.

భద్రతామండలి సమావేశం కావడానికి ముందు పోర్చుగల్ ప్రతినిధి క ప్రకటన చేస్తూ గినీ చేసిన ఆరోపణ నిజం కాదని ఖండించారు.

ఉథాంట్ ఆదేశంపై భద్రతామండలి సమావేశమై గినీ పరిస్థితిపై మూడు గంటల పాటు చర్చించింది.

అయిదు ఆఫ్రో, ఆసియన్ దేశాలు—బురుండి, నేపాల్, సిరాలియోన్, సిరియా, జాంబియా—ఒక ముసాయిదా తీర్మానం ప్రతిపాదించాయి.

ఆ తీర్మానంలో క్రింది అంశాలు వున్నవి :

1. గినీపై దురాక్రమణ దాడిని వెంటనే విరమించాలి. 2. అన్ని విదేశీ, కిరాయి సైనిక దళాలను, వాటి ఆయుధ సామగ్రిని వెంటనే ఉపసంహరించాలి. 3. గినీలో పరిస్థితిని పరిశీలించి వెంటనే నివేదిక పంపడానికి సమితి ప్రత్యేక ప్రతినిధి వర్గాన్ని కొనాక్రికి పంపాలి. 4. భద్రతా మండలి అధ్యక్షునితోను, ఉథాంట్‌తోను సంప్రతించి సమితి ప్రతినిధి వర్గాన్ని రజపాంచాలి.

భద్రతామండలి సమావేశానికి పోర్చుగీస్ ప్రతినిధి హాజరు కాలేదు. ఈ సమావేశం నిర్వాటును నిరసిస్తూ తెలుపుతూ ఒక లేఖ పంపారు.

గినీలో విదేశీ దళాల దాడి జరిగినట్లు కొనాక్రి నుంచి తమ ప్రతినిధులు వార్త పంపారని న్యూయార్క్‌లోనిసమితివర్గాలవారు, అమెరికన్ వర్గాలవారు తెలియ జేశారు.

సమితి అధికారి వర్తమానం

విదేశీ సైనిక దళాలు నిన్న గినీ రాజధాని కొనాక్రి నగరంపై దండయాత్ర చేసినవని కొనాక్రిలో వున్న ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమాల అధికారి పాల్ హాఫ్‌మన్ ఉథాంట్‌కు నిన్ననే వర్తమానం పంపారు. ఈ వర్తమానాన్ని ఉథాంట్ భద్రతామండలి సమావేశానికి పంపారు.

రాజధాని కొనాక్రిపై యుద్ధ విమానాలు తిరుగుతుండగా వాటి అండతో నాలుగు పడవలలో వచ్చిన విదేశీ సైనికదళాలు నగరంలో ప్రవేశించడాన్ని తాను స్వయంగా చూశానని ఈ అధికారి తన వర్తమానంలో పేర్కొన్నారు.

గినీలో పరిస్థితి విషమంగా వున్నదని ఉథాంట్ భద్రతామండలి అత్యవసర సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

గినీలోనున్న సైనిక తిరుగుబాటును పోర్చుగీస్, దాడిగా గినీ ప్రభుత్వం ఆరోపిస్తున్నదని ఆఫ్రో లేడియాలో పోర్చుగల్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

శ్రీ డి. పి. ధర్ న్యూయార్క్ పయనం

న్యూయార్క్, నవంబరు 23 : న్యూయార్క్‌లో భారత రాయబారి శ్రీ డి. పి. ధర్ నిన్న ఇక్కడ నుండి న్యూయార్క్ బయలుదేరి వెళ్లారు.

సమితిలో భారత కాశ్మీర్ ఏమస్య చర్చను పరిష్కరించ అభిప్రాయంతో భారత ప్రభుత్వం శ్రీ ధర్‌ను న్యూయార్క్‌కు పంపింది.

న్యాయవాదుల బిల్లు ఉపసంహరణ
లోక్‌సభ అనుమతి

న్యూఢిల్లీ, నవంబరు 23 : దాదాపు రెండేళ్లుగా పరిశీలనలో ఉన్న న్యాయవాదుల బిల్లును ఉపసంహరించుకొనడానికి లోక్‌సభ నేడు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది.

ఈ బిల్లును 1968 డిశంబర్‌లో రాజ్యసభలో ప్రతిపాదించారు. ఈ బిల్లు ఉపసంహరణకు రాజ్యసభ ఇదివరకే అనుమతించింది.

ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించిన అనంతరం లోక్‌సభ ఈ బిల్లును పరిశీలక సంఘానికి పంపింది. పరిశీలక సంఘము, న్యాయవాదుల సంఘాలు సూచించిన మార్పులకు బిల్లులో తగు అవకాశాలు లేనందున ఈ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకొంది.

రాష్ట్ర నాయకుల ఢిల్లీ ప్రయాణాల అంతర్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 23 : రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీ వెళ్లిన తరువాత, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. వరసా రెడ్డి, ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ చొక్కారావుగార్లు కూడా నిన్నన ఢిల్లీ వెళ్లడంలోని ఆంతర్యం, వ్యక్త రాష్ట్ర నాయుల వ్యూహాలను అకలింపు చేసుకొని, వాటికి ప్రతివ్యూహాలను పేయడానికే అని ఇక్కడ చెబుతున్నారు. వీరు ఉభయులు ప్రధానిని, కొత్త కాంగ్రెసు అధ్యక్షుని, కేంద్ర ఆర్థిక మంత్రిని కలుస్తారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారం ఇవ్వడం అనేటటువంటి ప్రతిపాదన మాత్రమే—మంత్రి శ్రీ వి. బి. రాజు యత్నం ప్రభుత్వ విభజన వాదమేనని, రాష్ట్ర విభజనకు శ్రీ రాజాజీకన్నుడు ప్రభుత్వంలో అంతర్భాగమై ముఖ్య మంత్రితో మైత్రి వల్లను, మరోవైపుడు ఎదురు పక్షంలో చేరి శత్రుత్వము వల్లను ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి సోపానాలను నిర్మింపేదిగానే ఉన్నదని అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు.

ప్రజాసమితిఅధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రత్యేక రాష్ట్ర వాదం తారస్థాయిలో ఉంటే, శ్రీ నల్లూరి బసవరాజు వాదము: సుందరస్థాయిలో మాత్రమే ఉన్నట్లని ఉభయుల అభ్యర్థనా ఒక్కటేనని, ఇక్కడ ప్రభుత్వ వర్గాల వారు భావిస్తున్నారు. వారి ప్రచార తరంగ ఉధృతాన్ని తట్టుకొనడానికి నలుగురు నాయకుల ఢిల్లీ యాత్ర జట్టు, జట్టుగా జరిగిందని అంటున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వరసా రెడ్డి ఢిల్లీ వెళ్లే ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని ఆంధ్ర ప్రదేశ్‌లోని వర్తమాన రాజకీయ పరిస్థితులను గురించి సమీక్ష జేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు మొన్న శుక్రవారం తెలంగాణా పంచాయతులలో సమావేశములు జరిపి, తెలంగాణాలో కొత్త కాంగ్రెసును పునరుద్ధరించ వలసి వచ్చినదని గురించి చర్చించారు. సమైక్యతలోనే రాష్ట్ర ప్రజలందరి, ముఖ్యంగా తెలంగాణా ప్రజల శ్రేయస్సు ముడిపడి ఉన్నదని, అందువల్ల సమైక్యతా ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి కొనసాగించడానికి, ఈ ఉద్యమంలో యువకులను, విద్యార్థులను, మేధావులను, రైతుకూలీ వర్గాలను సంఘటిత పరచడానికి నిర్ణయించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వరసా రెడ్డి ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలను ఇవ్వాలని కొందరు కోరుతున్నారని, అందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుమంటున్నారని చెప్పారు. చట్ట యంత్రాంగం మొక్క అవసరం ఏమీ లేదని, ప్రాంతీయ సంఘం యొక్క నిర్ణయాలు, ఆచరణ సాధ్యమైనవని ప్రభుత్వం అమలు చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం వాదనగా ఉన్నదని అయన అన్నారు.

మనిలాలో 146 గురు మృతి
తుపానులో మరో 318 మంది గల్లంతు

మనిలా, నవంబరు 23 : మనిలాలో గత గురువారం వచ్చిన తుపాను కారణంగా 146 మంది మరణించినట్లు ధృవపడిందనీ, మరో 318 మంది జాడ తెలియడం లేదనీ, రిలీఫ్ కమిషన్ 136 గురు జాలర్ల సముద్రంలో మునిగిపోయి ఉంటారనీ సహాయ కార్యక్రమాల నిర్వహణ అధికారులు చెప్పారు.

ఎన్నికల చట్టం సవరణ

న్యూఢిల్లీ, నవంబరు 23 ఎన్నికల చట్టాన్ని సవరించడానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి పార్లమెంటరీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడు రాజ్యసభలో పై విషయాన్ని తెలియ జేశారు.

ఈ పార్లమెంటరీ సంఘానికి లోక్‌సభ సభాపతి అధ్యక్షుడుగా వుంటారు. ఈ విషయమై సభాపతి ఢిల్లాన్‌తో చర్చించామని మంత్రి పేర్కొన్నారు.

పార్లమెంటరీ కమిటి ఏర్పాటు గురించి పార్లమెంటు ఉభయ సభలలోను తీర్మానాలు ప్రతిపాదించాలని ప్రభుత్వం సంకల్పించినదని ఆయన చెప్పారు.

45 మంది దొంగ రవాణాదారుల అరెస్టు
400 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం

హైదరాబాద్, నవంబరు 23: అంతర్ రాష్ట్ర అక్రమ రవాణాదారులకు బియ్యం అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణపై అనంతపురం జిల్లా, గుంతకల్లులో ఇద్దరు టోకు ధాన్యం వర్తకులను శనివారం అరెస్టు చేయడం జరిగిందని విమా బ్రదర్సు పోలీసు సూపరింటెండెంటు శ్రీ సురునాథరావు పేర్కొన్నారు.

వారు ఒక్కొక్క వినియోగదారుని పేర ఒక్కసారిలాగా ఎస్మాసట్లు పట్టి లోగడ దీపీలు సూపరన్నారు. 248 క్వింటాళ్ళ బి. టి. బియ్యంను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పుంగనూరులో మరొక టోకు వర్తకుని అరెస్టు చేశారు. సరియైన పర్మిట్ లేకుండా బియ్యం రవాణా చేసినందుకు 119 క్వింటాళ్ళ బియ్యాన్ని కూడా స్వాధీనపరచుకున్నారు.

చిత్తూరు జిల్లాలోని ఆంధ్ర తమిళనాడు సరిహద్దులలో 77 బస్తాల ఆహారధాన్యంతో అక్రమ రవాణా సాగిస్తున్న లారీ అటకాయించారు. నలుగురిని అరెస్టు చేశారు. ఆహార ధాన్యాలలో లారీని స్వాధీనం చేసుకున్నారు.

మహారాష్ట్రలోకి 34 బండ్లమీద 150 క్వింటాళ్ళ బియ్యం రవాణా చేస్తుండగా అటకాయించారు. 34 మంది అక్రమ రవాణాదారులను అరెస్టు చేశారు.

నిజామాబాద్ జిల్లా కప్పెస్టేషను వద్ద ప్రయాణికుల రైలుపై దాడి జరిపి 50 బస్తాల బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా సాగిస్తూ పట్టుకున్నారు. 119 క్వింటాళ్ళ బియ్యాన్ని కూడా స్వాధీనపరచుకున్నారు.

బెంగాల్ పార్టీలు: రాజకీయపక్షాల సభపై మార్క్సిస్టు సభ్యుని వ్యాఖ్యానానికి సభ్యులు ఆగ్రహం

న్యూఢిల్లీ, నవంబరు 23 :

పశ్చిమబెంగాల్‌లోని బరాసత్‌లో 'సామూహిక హత్యల'పై లోక్‌సభలో నేడు తీవ్ర గందరగోళం చెలరేగింది. అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన వాయిదా తీర్మానం స్వీకరించదగునా లేదా అన్న అంశంపై తాము నిర్ణయం చేసేముందు, నేటి సాయంత్రానికల్లా సభలో ఒక ప్రకటన చేయాలని సభాపతి శ్రీ ఢిల్లాన్ ప్రభుత్వాన్ని ఆదేశించారు.

పార్లమెంట్సు గురించి అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబోసు చేసిన వ్యాఖ్య సభలో తీవ్ర గందరగోళాన్ని పుష్టించింది. సభాపతి ఆ వ్యాఖ్యలను సభ రికార్డు నుంచి తొలగించ జేశారు. కొత్త కాంగ్రెసు సంస్థా కాంగ్రెసు, జన సంఘం, స్వతంత్ర పక్షాల సభ్యులు పెక్కు మంది యితర సభ్యులు ఆ వ్యాఖ్యకు తీవ్ర ఆక్షేపణ తెలిపారు. అతివాద కమ్యూనిస్టు సభ్యులకు కూడా ఆ వ్యాఖ్య కొంత కోపం తెప్పించినట్లు కనిపించింది.

ఆ వ్యాఖ్య ఉపసంహరించుకోవడానికి శ్రీ బోసు నిరాకరించగా, అతివాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ ఎ. కె.గోపాలన్ తమ పార్టీ తరపున వివరం ప్రకటించారు. శ్రీ గోపాలన్, మరి కొందరు అతివాద కమ్యూనిస్టు సభ్యులు ఆ తర్వాత శ్రీ బోసు వాదిస్తూండడం కనిపించింది.

శ్రీ బోసు స్వయంగా తమ వ్యాఖ్యను ఉపసంహరించుకోవాలని సభ్యులు పట్టుబట్టనప్పటికి, శ్రీ గోపాలన్ విచారాన్ని సభాపతి ఆమోదించారు. శ్రీ బోసు సభ నుంచి ఒకటకు వినిపివేయాలని కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ రణధీర్‌సింగ్ కోరారు.

అధికార కాంగ్రెసు వర్గాల వాదనను శ్రీ రణదీర్‌సింగ్ సమర్థిస్తూ పశ్చిమ బెంగాల్‌లో మాత్రమే కాకుండా దేశం మొత్తంమీద ఎన్నికలు పనిపంలో ఉన్నాయన్నారు.

ప్రతిపక్షంవారు ఈ హత్యలను స్వప్రయోజనాలకు వినియోగించుకోవాలని చూస్తున్నారంటూ ఈ హత్యలు పోలీసుల బలప్రయోగం వల్ల జరిగాయా లేక పార్టీలో అంతఃకలహంవల్ల సంభవించాయా అన్నది నిర్ణయించడానికి న్యాయమూర్తి దర్యాప్తు జరుగడం సముచితమన్నారు.

శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ కూడా యీ వాదనను ఎర్రక్కించారు.

సభలోఅరుకోకుండా ఈసమస్యను మార్క్సిస్టు కమ్యూనిస్టులు, మితవాద కమ్యూనిస్టులు ఎస్.ఎస్.పి. పిఎస్.పి. సభ్యులు కొందరు సావధాన తీర్మానాల ద్వారా చర్చించాలంటూ శాంతి పరిచారు.

హత్యలు జరిగినందుకు పోలీసులను విమర్శిస్తూ, వాయిదా తీర్మానాలు ఎందుకు స్వీకరించడం లేదని, శ్రీ బోసు సభాపతిని ప్రశ్నించారు. మీరు ఈ ప్రభుత్వాన్ని రక్షిస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

మితవాద కమ్యూనిస్టు పక్షం ఉప నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ కూడా ప్రభుత్వాన్ని విమర్శించారు. సమాజంలో ఒక వర్గానికి ఇలాంటివి జరగనివ్వరాదని, ఈ విషయాన్ని మనం గమనంలోకి తీసుకోక తప్పదని ఆయన అన్నారు.

శ్రీ బోసు : మీరు (కొత్త కాంగ్రెసు సభ్యులు) కసాయి వాళ్ళు.

ప్రొఫెసర్ ముఖర్జీ : డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా (ప్రతిపక్ష నాయకుడు) ఈ సమస్యను ప్రస్తావించాల

ఒంగోలులో 132 కె. వి. సబ్—స్టేషను ఇనిషేషన్ మంత్రి శ్రీ కొండా నారపరెడ్డి ప్రారంభోత్సవం చేసిన దృశ్యం.

రాష్ట్రవ్యాపితంగా మునిసిపల్ ఉపాధ్యాయుల ఆందోళన

డిసెంబరులో ధర్నా కార్యక్రమానికి నిర్ణయం

విజయవాడ, నవంబరు 23 : మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు డిసెంబరులో జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య జనరల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పురపాలక సంఘం ఉపాధ్యాయులకు వివిధ పద్దుల కింద రావలసిన బకాయిలు సంవత్సరాల తరబడి గడచినా రావడంలేనని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పరిస్థితి దుర్భరంగా తయారయిందన్నారు. బకాయిలతో పాటు కొత్త వేతనాలు చెల్లించవలసి వస్తుందని, కొత్త స్కేళ్ళలో ఫిట్టింగ్ చేయకుండా మునిసిపాల్టీలు ఆపివేశాయన్నారు.

సమితులు, జిల్లాపరిషత్‌లకు విద్యా నిర్వహణకై పూర్తిగ్రాంటులు చెల్లించే విధానాన్ని పురపాలక సంఘాలకు కూడా వర్తింప చేయాలన్నారు. ఆర్థిక వనరులు లేవందును పాఠశాలలు మూసివేస్తున్నట్టు చాలా పురపాలక సంఘాలు ప్రకటిస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాపితంగా ఆందోళన ప్రారంభిస్తేనే తప్ప ప్రభుత్వం కదలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరచారు. అందువల్ల డిసెంబరులో ధర్నాలు నిర్వహించడానికి ఉపాధ్యాయుల సమాయత్త పరచవలసినదిగా కార్యకర్తలకు శ్రీ విజయరామరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

—:o:—

రంగూన్‌లో విద్యార్థుల అల్లర్లు

రంగూన్, నవంబరు 23 : రంగూన్‌లో మొన్న అఖిల బర్మా విద్యార్థి, యువజన సమితులు జరిగిన సందర్భంలో అల్లర్లు చెలరేగాయి. పోలీసులు 500 మందిని అరెస్టు చేశారు.

పరిస్థితి ఇప్పుడు అదుపులోనే వున్నది. ఈ మహోత్సవాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థులు ఒక ప్రభుత్వ బస్సును, మరి మూడు టాక్సీలను తగులబెట్టారని, దుకాణాలను లూటీ చేశారని, రాళ్ళు విసిరారని అధికారులు ప్రకటించారు. మొన్న రాత్రి నగరంలోని దుకాణాలను, సినిమా థియేటర్లను మూసివేశారు.

చంద్రునిపై పరిశోధన కేంద్రం

సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞుని ప్రకటన

మాస్కో, నవంబరు 23 : చంద్రమండలంలో పరిశోధన కేంద్రాలను నెలకొల్పడానికి లూనోఖోడ్ ప్రయోగాలు తోడ్పడగలవని ప్రముఖ సోవియట్ ఖగోళ శాస్త్రవేత్త అలెగ్జాండర్ మైఖిలోవ్ ప్రావ్దాలో వ్రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

చంద్రునిపై అబ్జర్వేటరీని ఏర్పాటు చేసే విషయమై తాము ఇప్పుడు పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు.

లూనోఖోడ్—1 యాత్ర విజయవంతమైంది. ఇది అయిదు రోజులపాటు చంద్రునిపై కదలగలిగినే ఇక ఆపైన ఎన్ని కిలోమీటర్ల దూరమైనా ప్రయాణం చేయగలదని ఆయన తెలిపారు. ఇది ఎన్నో విషయాలను పరిశీలిస్తున్నదని వ్రాశారు.

రాజమండ్రిలో బస్సు సమ్మె

ప్రయాణీకుల అవస్థ

రాజమండ్రి, నవంబరు 23 : రాజమండ్రి నుంచి బయలుదేరే అన్ని బస్సురూట్ల మోటారు వరవారు కొన్ని పిటి స్సు రూట్ల మోటారు వరవారు నేటి ఉదయం ఆరు గంటల నుండి సమ్మె ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా కనీస వేతనాల అమలు పరచవలసిందిగా కోరుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి అమలు పరచడం జరుగులేదు.

వాలుగు రోజులుగా రిక్షాలు తిరుగడం లేదు. ప్రయాణం చేసేవారు ఆందోళన పడుతున్నారు. కో—ఆపరేటివ్ రిక్షాల వారు ఇష్టం వచ్చిన కిరాయి అడుగుతున్నారు. రైళ్ల ద్వారా రాక పోకలు జరిపే వారు తమ సామాను మోసుకు పోవలసి వస్తున్నది. ఆడవారికి చాలా యిబ్బందిగా ఉంది. (స్వ. వి.)

—:o:—

ద్రోణంరాజు సత్యవతి మృతి

తాడేపల్లిగూడెం, నవంబరు 23: ఆంధ్రపత్రిక స్థానిక ఏజెంటు శ్రీ ద్రోణంరాజు కృష్ణారావు సతీమణి శ్రీమతి ద్రోణంరాజు సత్యవతి 19వ తేదీన మరణించారు. భర్త, నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. (స్వ. వి.)

బెంగాల్‌లో దౌర్జన్య చర్యల నిరోధచట్టం

బంగ్లా కాంగ్రెస్, సంస్థా కాంగ్రెస్‌ల హర్షం: బెంగాల్ బంద్‌కు వామపక్షాల సన్నాహం

కలకత్తా, నవంబరు 23 : పశ్చిమ బెంగాల్‌లో దవుర్జన్య చర్యలను నిరోధించేబిల్లుపై రాష్ట్రపతి సంతకం చేశారు. ఈ బిల్లు పట్ల బెంగాల్‌లోని రాజకీయ వర్గాలవారు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఈ కొత్త చట్టాన్ని సముచితమైనదిగా బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ అభివర్ణించారు.

ఈ చట్టం వల్ల బెంగాల్ ప్రభుత్వానికి మరిన్ని అధికారాలు అలు పడగలవని నక్సలైట్లు,తదితరులు దవుర్జన్య చర్యలను పోలీసులు మరింత కట్టుదిట్టంగా నిరోధించగలరని ఆయన అన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఒక ప్రకటనచేస్తూ, ఈ కొత్త చట్టానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులంతా తమ నిరసనను ప్రకటించాలని, దీన్ని వ్యతిరేకించడానికి తమ పార్టీ డిసెంబరు 14 వ తేదీన బెంగాల్ బంద్ జరపాలని పిలుపు ఇచ్చినదని చెప్పారు.

రాష్ట్రంలోని ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేయడానికే ఈ చట్టాన్ని వినియోగిస్తారని, రాష్ట్రంలో పంటలు తరలిన వచ్చిన సమయంలోనే దీన్ని తెచ్చారని ఆయన అన్నారు.

రాష్ట్ర సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రతాపచంద్రచందుర్ ఒక ప్రకటన చేస్తూ, ప్రస్తుత పరిస్థితిని అదుపు చేయడానికి ఈ చట్టం అవసరమని అన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ ఘోష్, పి. ఎస్. పి. తిరుగుబాటు వర్గం ప్రధాన కార్యదర్శి శ్రీ స్వరాజ బంధు భట్టాచార్య ఈ చట్టాన్ని వ్యతిరేకించారు. ఈ చట్టంవల్ల పోలీసులదారుణ హింసాకాండ మరింత ఎక్కువ కాగలదని వీరు పేర్కొన్నారు.

ఈ కొత్త చట్టాన్ని ప్రతిఘటించడానికి అన్ని రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్ల నాయకులు సమావేశంపై సమిష్టిగా ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పోలీసుల దమననీతి మరింత పెచ్చరిల్లడానికి లోబడే ఈ కొత్త శాసనాన్ని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించాలని సోషలిస్టు యూనిటీ సెంటర్ ప్రధాన కార్యదర్శి శ్రీ నిహార్ ముఖర్జీ విజ్ఞప్తి చేశారు.

తమ పార్టీ యావచ్ఛక్తిని వినియోగించి ఈ చట్టాన్ని ప్రతిఘటిస్తుందని మితవాద కైపదం చేసుకున్నది. ఖమ్మం పంచాయతీ సమితి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషను మరియు భద్రాచలం పంచాయతీ సమితి మార్క్సిస్టు వారి ఆధ్వర్యంలోయున్నది. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్—చైర్మన్‌గా ఇటీవల ఎన్నికయ్యారు. ఈ పార్టీకి చెందిన శ్రీ ఎజాజ్ అలీ ప్రస్తుతం రాష్ట్ర శాసన సభ్యులు. వీరు ఖమ్మంజిల్లా ఎన్నికయ్యారు.

గిరిజనులకు బంజర్ల పంపిణీ

వ్యవసాయ కార్మిక మహాసభల తీర్మానం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

కొత్తగూడెం, నవంబరు 23: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదవ వ్యవసాయ కార్మిక మహాసభలు ఈనెల 14 మరియు 15వ తేదీలలో ఖమ్మం పట్టణ హోచిమిన్ నగర్‌లో జరిగాయి. రాష్ట్రం నలుమూలలనుండి 570 మంది వ్యవసాయ ప్రతినిధులు పాల్గొన్నారు. అనేకమంది గిరిజన మహిళలు రెండు రోజులపాటు సమావేశాలలో పాల్గొనడం ఒక విశేషం.

ఖమ్మం పట్టణ వర్తక సంఘం కార్యాలయ ఆవరణలో భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కార్మిక పతాకావిష్కరణ గావించడంతో ఈ మహాసభల ప్రారంభమయినాయి. సర్వశ్రీ గుంటూరుబాపనయ్య, యం. యల్. సి., మోటూరిపానుమంతరావు,పర్వా సత్యనారాయణ, గంగాధరరావు, మంచిగంటి రామకిషన్‌రావు, రజాక్ ఆలీ, యం. ఎల్. ఏ., జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. ఆర్. చంద్రం, ఖమ్మం మునిసిపల్ చెయిర్మన్ శ్రీ చిర్రా ఉరిలక్ష్మీనర్సయ్య, భద్రాచలం మరియు ఖమ్మం పంచాయతీ అధ్యక్షులు శ్రీరాములు మరియు శ్రీరాయల వీరయ్య సమావేశాలకు ప్రత్యేకంగా హాజరయ్యారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ కార్మిక కార్యదర్శి శ్రీ పుదిశ్శేరి ప్రత్యేకాహ్వానితునిగా పిలువబడ్డారు.

ప్రతినిధుల మహాసభకు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షత వహించారు.

సమావేశంలో కొత్త కాంగ్రెసు ఏ..ఐ. సి. సి. పాట్నా మహాసభ వ్యవసాయం గూర్చి తీర్మానించిన తీర్మానాన్ని మహాసభ స్వాగతించింది. రాష్ట్రంలోని రైతులకు పంటలు అధికంగా పండించుటకు ప్రభుత్వం తగిన సీటి మరులు కల్పించలేక పోతున్నందులకు సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంసించింది.

గత మహాసభ పెమ్మరులో జరిగిన పరిణామాలు తీసుకున్న నిర్ణయాల అమలుకు రాష్ట్ర వ్యవసాయ రైతులు, కార్మికులు సమైక్యంగా పిలుపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన జరుపవలసిందిగా మహాసభ పిలుపు నిచ్చింది. కొత్త కాంగ్రెసులో ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర— మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ ముఖ్య మంత్రులు 'మిసి సిండికేట్' గా ఏర్పడ్డారని మహాసభ విమర్శించింది.

గిరిజనుల అదీనంలోయున్న మొత్తం బంజరు భూములను వారి స్వాధీనంలోనే యుంచి వెంటనే ప్రతి కుటుంబానికి పది ఎకరాల చొప్పున భూమిని కేటాయించవలసిందిగా మహాసభ తీర్మానించింది. గిరిజనేతరుల స్వాధీనంలోయున్న బంజరులను స్వాధీనపరచుకుని, సెడ్యూలు ప్రాంతాల యందలి ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాల భూమిని శాశ్వత ప్రాతిపదికిగా పట్టాలను ప్రదానం చేయవలసిందిగా సమావేశం కోరింది.

దేశంలో సాగుతున్న పక్షపాత ఉద్యోగ కార్యక్రమాలను ఆపుచేసి దేశంలో రాష్ట్రంలో సాగుతున్న పోలీసుల దమన నీతిని, హత్యాకాండలను మహాసభ విమర్శించింది.

జిల్లాలోని 345 గ్రామపంచాయితీలలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లాలో దాదాపు 90 గ్రామపంచాయితీలను కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

ఇందిరాగాంధి కాంగ్రెసు మితవాద అభివృద్ధిని నిరోధక శక్తులకు లొంగిపోయిన దన దానికి ఈ చట్టం తార్కాణమని, ప్రజలు సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని ఈ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

మూకుమ్మడి హత్యలపై దర్యాప్తు

కలకత్తా సివార్లలో 11 మందిని మూకుమ్మడిగా హత్యచేసిన దారుణ సంఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని బెంగాల్‌కు చెందిన ఆరుగురు పార్లమెంటు సభ్యులు నిన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

పోలీసులే ఈ హత్యలు చేశారని వీరు ఆరోపించారు. ఈ ప్రతినిధివర్గంలో శ్రీ శ్రీ జ్యోతిబాసు (సి.పి.ఎం.), హిరేన్ ముఖర్జీ భూపేష్‌గుప్తా, కల్యాణ్‌రాయ్ (సి. పి. ఐ.), తిదీప్ చౌధురి (ఆర్. ఎస్. పి.), చిత్తబాసు (ఫార్వర్డ్ బ్లాకు),

హత్య చేయబడిన వారిలో ఎనిమిదిమంది నక్సలైట్లని కలకత్తాలో పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కల్యాణ చక్రవర్తి ఒక ప్రకటన చేశారు.

ఈ దారుణ సంఘటనపై బెంగాల్ న్యాయవాదుల సంఘం దర్యాప్తు జరుపుతున్నదని సంఘ కార్యదర్శి శ్రీ అరుణ ప్రకాశ్ చటర్జీ ప్రకటించారు.

నిన్న ఉత్తర కలకత్తాలో పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు.

మాదన్నపేట గ్రామం గవర్నమెంటు భూములు

హైదరాబాద్, నవంబరు 23 : వరంగల్లు జిల్లా నరసంపేట తాలూకా మాదన్నపేట గ్రామంలో 22 మంది భూస్వాములను, చట్టవిరుద్ధంగా వారు ఆక్రమించిన గవర్నమెంటు భూములనుంచి గత బుధవారం తొలగించారు. ఇలా స్వాధీనం చేసుకున్న భూములు 62 ఎకరాలు. అందులో 17 ఎకరాలు మాగాణి 45 ఎకరాలు మెట్ట.

స్పెషల్ డిప్యూటీ తాసిల్దారు శ్రీ సి. ఎస్. రామచంద్రమూర్తి ఈ భూములను 51 హరిజన కుటుంబాలకు వ్యవసాయానికిగాను కేటాయించారు.

విశిష్టతను కోరువారందరూ

పిరమిడ్

పోర్టులాండ్ సిమెంటునే

ఎన్నుకొనుటకు మూడు ముఖ్యకారణాలు

త్వరితంగా అతి బలిష్టతతోపాటు అత్యధిక శాశ్వత దృఢత్వం:
పిరమిడ్ పోర్టులాండ్ సిమెంటు ఎక్కువ దృఢత్వము కలిగిన సిమెంటు. అందువలన రాళ్ల పొదువైనది. I.S.I (ప్రభుత్వము)వారు నిర్దేశించిన మూడు మరియు ఏడు రోజుల కనీసపు ఒత్తిడి శక్తికి రెండు రెట్లు అధిక శక్తిని కలిగి యుండుటవలన, తక్కువ సిమెంటు వాడడంతో మీ నిర్మాణ వ్యయమును తగ్గించుకొని ఎక్కువ ప్రయోజనం పొందండి!

శీఘ్రకాలంలో చర్మముల (షట్టరింగుల) విడుదల
పిరమిడ్ సిమెంటులో అతి శీఘ్రకాలంలో అత్యంత దృఢత్వమును పొందుటవలన చర్మములను (షట్టరింగులను) తొందరగా విడుదల చేయవచ్చును. తద్వారా నిర్మాణ కాలవ్యవధి ఎంతో తగ్గుతుంది. ఫ్రీకాస్ట్ కాంక్రీటు పనులకు పిరమిడ్ సిమెంటు ఆదర్శప్రాయమైనది.

సాటిలేని నాణ్యత
మెగ్నీషియం అతి తక్కువగా వుండడం, తయారీలో రసాయనిక నియంత్రణ, కిల్న్‌లలో బాగా కాల్చబడడంవల్ల పిరమిడ్ సిమెంటుకు విశిష్టమైన నాణ్యత చేకూరుచున్నది.
పిరమిడ్ సిమెంటు వాడితే మీ నిర్మాణములు లీకులు, పగుళ్లు లేకుండా అందంగా వుంటాయి.

PC-3809 R

ఎల్లప్పుడూ పిరమిడ్ సిమెంటునే వాడండి!
అంతర్నిర్మితమైన దృఢత్వమునకు, పొదువుకు పిరమిడ్ పెట్టినది పేరు

తయారుచేయువారు:
పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సిమెంటునగరు P.O. బుగ్గాని పల్లి R.S. కర్నూలు జిల్లా. (A.P.)
ఉచిత సాంకేతిక సలహాలకు:
సిమెంట్ సర్వీస్ బ్యూరో
"ది గ్రోవ్". తేనాంపేట
మద్రాస్-18 కి రాయండి.

CG.78 TEL

స్విచ్ ఫ్యూజ్ కాదు





స్టార్టర్ సరిగ్గా ఉన్నప్పటికీ ఒక్కొక్కసారి పరికరాలు పాడైన మీ మోటారు కాలిపోవచ్చు. అందువల్ల నష్టం. కాలం కూడా పాడవుతాయి. విద్యుత్ ప్రవాహపు వేగపు ఒడుదుడుకుల వల్ల స్విచ్‌ఫ్యూజ్ సరిగ్గా పని చెయ్యక పోవటమే అందుకు కారణం. అందుకే మరికొన్ని డబ్బు ఎక్కువైనా పేరున్న కంపెనీ వారు తయారు చేసిన స్విచ్‌ఫ్యూజ్ తీసుకుంటే మంచిది. మరి పేరున్న కంపెనీ అంటే క్రాంప్టన్ గ్రీవ్స్‌ని మొట్ట మొదటగా చెప్పాల్సిందే. క్రాంప్టన్ స్విచ్‌ఫ్యూజ్‌లో ఎన్నో ప్రత్యేకతలున్నాయి—

- లోహంతో తయారైన ప్రతి భాగమూ ఎలక్ట్రోప్లేటింగ్ చేయబడటం వల్ల తుప్పు పట్టదు. ఏళ్ళ తరబడి పని చేస్తుంది.
- వైరింగ్ కోసం కావలసింత జాగా ఉంది.
- వాతావరణం పలస దీనిలో ఏ రకమైన చెడ్డ మార్పులూ రావు.

అందువలే స్విచ్‌ఫ్యూజ్ తీసుకునేటప్పుడు, కేవలం స్విచ్‌ఫ్యూజ్ కావాలని అడగకండి—క్రాంప్టన్ స్విచ్‌ఫ్యూజ్ కావాలని అడగండి.

రైతులు ముమ్మాటికీ కోరుకునేది—క్రాంప్టన్ స్విచ్‌ఫ్యూజ్

Crompton Greaves

క్రాంప్టన్ స్విచ్‌ఫ్యూజ్

గ్రీవ్స్ లిమి, 2538, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్—3, * బొంబాయి మ్యూచుయల్ బిల్డింగ్, ఎస్. వి. పి. బోస్ రోడ్, మద్రాసు—1 * ఆథరైజ్డ్ డీలర్సు: ప్రీమియర్ ఇంజినీరింగ్ కార్పొరేషన్ 183/184, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్, * ఉపడస్టా&సన్స్, రుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్, * యువర్ ఇంజినీరింగ్ కో, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్, * మధుఇంజినీరింగ్ కో., 5/212 మున్సిపల్ బిల్డింగ్స్, బస్టాండు కర్నూలు * క్రిస్టో ఎలెక్ట్రికల్‌స్టోర్స్, స్టేషన్‌రోడ్, నిజామాబాద్ * జయ ఇంజినీరింగ్ అండ్ ఎలెక్ట్రిక్ కో., జి. పి. ఎస్. రోడ్, వరంగల్, * లక్ష్మీ ఇంజినీరింగ్ కో., మెట్టపల్లి, కరీంనగర్‌జిల్లా * సమరు కొండయ్య, ఉస్మాన్‌గంజ్, కరీంనగర్ * సాగర్ ఏజన్సీస్, బస్టాండు సమీపమున, నిర్మల్, ఆదిలాబాద్‌జిల్లా * ఈశ్వర్‌లాల్ బ్రదర్స్,ఎం.జి. రోడ్ ఆదిలాబాదు, * ఉమ ఇంజినీరింగ్ కో., మున్సిపల్ మెయిన్‌రోడ్, జడ్చెర్ల * కిరణ్ ఇంజినీరింగ్ కో., రాజగోపాలాచారి స్ట్రీట్ విజయవాడ, * శివరామ్ ఇంజినీరింగ్ కార్పొరేషన్, ఎదికెపాడు, విజయవాడ—5., * విజయవైశ్య కార్పొరేషన్, బ్రోకర్‌బజార్, గుంటూరు, * పద్మజ ఎలెక్ట్రికల్స్, నవర్‌పేట, స్టేషన్‌రోడ్,నెల్లూరు * దీపక్ ఎలెక్ట్రికల్స్, హైరోడ్, చిత్తూరు, * సుందరరాజులు అండ్‌కో., గాంధినగర్,నెల్లూరు * యునైటెడ్ ఎలెక్ట్రిక్ కో., ఆంధ్రజ్యోతి రోడ్, పిఠాపురం * లక్ష్మీ ఆటో ఇంజినీరింగ్ కో, స్టేషన్‌రోడ్, రాజోలుగూడెం, * పద్మజ ఏజన్సీస్, 6—ఎ పేరాడీరోడ్, తిరుపతి, * పట్టాభి కమర్షియల్ సిండికేట్, పంతులు స్ట్రీట్, కాకినాడ, * న్యూఇండియా ఇంజినీరింగ్ కో., ఎర్రబాలుసెట్టి స్ట్రీట్, మద్రాసు—1 * వి. జి. మన్నీర్‌దాస్ అండ్‌కో., 51 బ్రాడ్‌వే, మద్రాసు—15, కుర్రోపర్ బ్రదర్స్, ఎర్రబాలుసెట్టి స్ట్రీట్, మద్రాసు—1 * ఆల్ ఇండియా ఎలెక్ట్రికల్స్, 40 ఎర్రబాలుసెట్టిస్ట్రీట్, మద్రాసు—1, * నేషనల్ ఇంజినీరింగ్‌కో., ఎంప్లాయీస్ లిమిటెడ్, ఆంధ్ర చేంబర్ బిల్డింగ్, 272/273 అన్నాసాయకుస్ స్ట్రీట్, మద్రాస్, * రైమండ్ ఇంజినీరింగ్ కో., 6 ఎర్రబాలుసెట్టి స్ట్రీట్, మద్రాసు—1.

తెనాలి-ఒంగోలు ప్రయాణీకులకు చైలు

త్వరలో అదనపు ఏర్పాటు

ఒంగోలు, నవంబరు 23 : తెనాలి—ఒంగోలులమధ్య అదనంగా ఒక ప్రయాణికుల రైలుబండిని త్వరలో నడపవలసిన్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం. భామన్‌కి ఆంధ్రపత్రిక విలేకరికి తెలియజేశారు.

రైలుకు గల శక్తి బట్టిపోతే బండి నెమ్మదిగా రైలు బండ్లను ప్రవేశపెట్టే ప్రతిపాదన లేదన్నారు.

విజయవాడ డివిజన్ డివిజనల్ మేనేజర్ వెంకటేశ్ శ్రీ ఆర్. శ్రీనివాస్, వీరు శ్రీ బాట్లివాలాకు తదితర అధికారులు వెంటరాగా జనరల్ మేనేజర్ శ్రీ భామన్ ఒంగోలు రైల్వేస్టేషనును తనిఖీ చేశారు.

ఒంగోలు స్టేషను మాస్టరు శ్రీ ఎం. అబ్దుల్ కాదిర్ వారికి స్వాగతం చెప్పారు.

ఒంగోలు రైస్మర్చంట్ అధ్యక్షులు శ్రీ వేమూరి ఆంజనేయులు ఒంగోలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ ఆర్. ఎల్. నరసింహారావు, న్యాయవాది శ్రీ చిమ్మపూడి రమణారావు విలేకరులతో మాట్లాడారు.

తెనాలి నైట్‌పుండి ఉదయం పదిగంటలకు సరిగా వచ్చే రైలుబండ్లు లేవన్నారు. మెయిలు, పుష్పుల్ పెసెంజర్లలో ఒంగోలునుండి గిట్టుబాటు ఉండదన్నారు. గూడ్సు సెడ్డులు పెద్దవారికి సంతకు ఉంటాన్నారు. ఒంగోలు యార్డులో పార్సెలు టేబిల్లు బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.

పెద్దనగరాలలో ఒపుడు బుకింగ్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ప్రయాణం రద్దు పెరిగితే పట్టణంలో టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని ప్రారంభించే ప్రతిపాదన పరిశీలిస్తామని శ్రీ శ్రీ చెప్పారు. టీ స్టాలును కూడా జనరల్ మేనేజర్ తనిఖీ చేశారు. (స్వ. వి.)

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం కార్తిక బ. ఏకాద

1970 నం. నవంబరు 24 మంగళవా
మంగ : ఏకాదశి : రా. 1.10, హస్త : పూర్తి , వర్జ్యం : వ. 1.17 మొదల 3.02 వరకు.

1970 నం. నవంబరు 25 బుధవారం
బుధ : ద్వాదశి : రా. 2.3_, హస్త : ఉ. 6.24, వర్జ్యం: వ. 2.58 మొదలు 4.41 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని మొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మ వదములు కెల్లన్
మహాభారతము

శ్రీ సాధారణనామ సం. కార్తిక బ. ఏకాదశి
మంగళవారం

గవర్నర్ల సమావేశం

—:o:—

వివిధ రాష్ట్రాల గవర్నర్ల సమావేశం ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగింది అనేకమైన ముఖ్య విషయాలను గురించి వారు చర్చించారు. చివరకు ఐదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు. గవర్నర్లు అనుసరించదగు ప్రమాణాలను, సంప్రదాయాలను ఈ సంఘం రూపొందిస్తుంది ఇందుకు సంబంధించిన సూచనను రాష్ట్రపతి చేశారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, గవర్నర్లుకూడా దీన్ని సమర్థించారు.

అయితే ఈ సంఘం ప్రయోజనకరమైన పని ఏమైనా చేయగలదా అన్న అనుమానం రావచ్చు. ఎందుచేతనంటే, ముందు రాబోయే పరిస్థితులు ఎట్లా ఉంటాయో ఊహించడం అంతసాధ్యమైన పనికాదు. రాజకీయం అన్నది లెక్కలు లాగా ఖచ్చితమైన శాస్త్రం కాదు అది క్షణక్షణ పరివర్తన శీలమైంది. అది అట్టిది కాకపోతే, అన్ని పరిస్థితులను ముందుగానే ఊహించవచ్చు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల రాష్ట్రపతి పరిపాలన విధింపునకు సంబంధించినటువంటి పరిస్థితి అప్పుడు అప్పట, అట్లా ఏర్పడుతుందని ఎవరైనా అనుకున్నారా?

అదీగాక, ఒక పరిస్థితి ఒక రాష్ట్రంలో ఏర్పడినప్పుడు దానికి ప్రత్యామ్నాయ మార్గం గూడా, అప్పట అదిగా ఉంటుంది. ఆ ప్రత్యామ్నాయ మార్గం గోచరించని స్థితి ఉంటే అది వేరే విషయం కాని జమ్మూ కాశ్మీర్ గవర్నర్ శ్రీ భగవాన్ సహాయ్ అన్నట్లు చెప్పబడుతున్న విషయాన్ని ఈ సందర్భంలో గమనించవలసి అవసరం ఉంది. ఇటువంటి పరిస్థితులు కొన్ని ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలు గోచరించవచ్చు; కొన్ని సందర్భాలలో గోచరించకపోవచ్చు కాని ఇప్పట ఈ ప్రత్యామ్నాయ మార్గాలు, పరిస్థితులు ముఖ్యం కాదు ముఖ్యమైన విషయం రాష్ట్రాల శాసనసభలు ఏ మంత్రివర్గం యోక్కగాని, లేక ముఖ్య మంత్రి యోక్కగాని బలా బలాను గురించి అనుమానాలు వచ్చినప్పుడు గవర్నర్లు తమ విచక్షణకన్నా అధికంగా, శాసన సభలో ఆ మంత్రివర్గానికి బలం ఉన్నదా, లేదా అన్న విషయాన్ని చూడవలసి ఉంటుంది. ఈ సందర్భంలో గవర్నర్ల ప్రమేయం అంతవరకే ఉండటం ప్రధానం. ఇటువంటి విషయాలలో రాజ్యాంగం చాలా స్పష్టంగా ఉన్నది. అందుచేత గవర్నర్లు అనుసరించదగు ప్రమాణాలు, పద్ధతులు ఎటువంటివి అయినా, అవి రాజ్యాంగాన్ని దాటి ఉండజాలవు కాబట్టి ఇటువంటి విషయాలలో రాజ్యాంగాన్ని అవలంబించి నడిపడం కన్నా సుష్ఠు అయిన ప్రమాణము పద్ధతి ఇంకొకటి ఉండదు.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడినటువంటి పరిస్థితిని చూచినా, లేక పూర్వం పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడినటువంటి పరిస్థితిని చూచినా, శాసన సభలో బలాబలాలు తేల్చుకొనడం ద్వారానే, ఆ పరిస్థితులకు పరిష్కారం అద్భుత న్నదని స్పష్టంగా కనిపించనే కనిపించింది. శాసనసభ అధికారాన్ని కాదనబోయినట్లు కనిపించి నప్పుడు మాత్రమే పరిస్థితులు విషమిస్తున్నాయి కాబట్టి ఇప్పట అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఏమి చేయవలసి ఉంటుందో ఇప్పుడు ఈ సంకల్పించబడిన సంఘం పరిశీలన చేయవలసి ఉంటుంది.

—— —:o: ——

రాష్ట్ర పంచాయతీరాజ్ మెడికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్

గుంటూరు, నవంబరు 23 : ఆంధ్ర ప్రదేశ్‌లో రెగ్యులర్ మరియు రూరల్ డిస్పెన్సరీలలో పనిచేయుచున్న మెడికల్ ఎంప్లాయీస్ అందరు డా. ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్. ఐ. ఎం. మెడికల్ ఆఫీసర్, కానుమోలు, కృష్ణా జిల్లా) అధ్యక్షులుగాను, వైస్ ప్రెసిడెంటు డా. ఎస్. శ్రీపతిరావు (డి. ఎం. అండ్ యస్. దుర్గి డిస్పెన్సరీ, గుంటూరు జిల్లా) వి. ఎల్. ఎస్. వాజపాయీజీ (జి.ఐ.ఐ.ఎం. ఆకునూరు కృష్ణాజిల్లా) సెక్రటరీ డా. ఎస్. వి. ఆర్. సాంబశివరావు (ఎల్. ఐ. ఎం. మున్నంగి గుంటూరుజిల్లా) శ్రీమతి వై. జలజాక్షి (మెటర్నటీ అసిస్టెంటు పి. ఎస్. డిస్పెన్సరీ ముప్పాళ సత్తెనపల్లి తాలూకా) జాయింటు సెక్రటరీగాను, డా. వి. ఎస్. సత్యనారాయణరాజు (ఎల్. ఐ. ఎం. మాణిక్యపురం శ్రీకాకుళం జిల్లా) 2వ జాయింటు సెక్రటరీగాను ట్రెజరర్‌గా డా. జి. టి. కె. వి. రంగాచార్యులుగారు (ఎల్. ఐ. ఎం. పి. ఎస్. డిస్పెన్సరీ ముట్నూరు గుంటూరు జిల్లా) ఎన్నికైనారు.

కార్యవర్గ సభ్యుల పేర్లు ఇవి:—డా. బి. ప్రభాకరం (వైజాగ్), డా. ఎం. కామేశ్వరరావు (తూర్పుగోదావరి), డా. సి. రామచంద్రశాస్త్రి (కొప్పాక, తూర్పు గోదావరి), డా. వి. సి. రామయ్య(ఒంగోలుజిల్లా), డా. జి. ఎస్. రామమూర్తి (చిత్తూరు జిల్లా), డా. ఎస్. భాస్కరరావు (కర్నూలుజిలా) డా. ఎ. రామచంద్రరావు(కడపజిల్లా), ఎనికళ్లతాతయ్య (అకూనూరు, కృ.డి), సేక్ అబ్దుల్ మకూరు (ఈతముక్కల ఒంగోలుజిల్లా), ఎం. రాధాకృష్ణమూర్తి, (ఇంటూర్ గుంటూరుజిల్లా), ఎల్. వెంకటేశ్వరరావు (పూనూరు).

ప్రభుత్వము వారిని పేస్కేల్సు త్వరగా యివ్వ వలసినదిగా ఈ కార్యవర్గం సమావేశమై అభ్యర్థించింది.

———:o:———

లండన్, నవంబర్ 23 : తూర్పు పాకిస్తానులో ఉన్నపుడు, తుపాను బాధితులకు పాక్ ప్రభుత్వం తగు సహాయం చేయడం లేదని విరసన తెలుపుతూ లండన్‌లోని పాక్ హైకమిషన్ కార్యాలయం ముందు 100 మంది పాకిస్తానీయులు శనివారం నిరసన సత్యాగ్రహం చేశారు.

భద్రతతో రైలు ప్రయాణాలు
దక్షిణ మధ్య రైల్వే కృషి

1966 నం. అక్టోబరులో దక్షిణ మధ్యరైల్వే ఏర్పాటు జరిగినప్పటినుండి, దాని ఆశయం ఎప్పుడూ యీ ప్రాంతంలోని ప్రజలకొరకుగాను భద్రతాయుత, సుఖవంతమైన ప్రమాణాన్ని ఏర్పాటు చేయుటయే గాక దాన్ని పెంపొందించుట కూడ అయి వున్నది. ఒక ప్రక్క దూర ప్రయాణం చేసే ప్రయాణీకుల అనేక రైళ్ల వేగాన్ని పెంచడమే గాకుండా గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లాంటి వేగంగా ప్రయాణం చేయు క్రొత్త రైళ్లను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. దీని కదనంగా మేము వివిధ భద్రతా చర్యలను అవలు జరుపుటలో మా బాధ్యతను విస్మరించలేదు. ఏలనగా వానిని అమలు జరుపనిచో రైళ్లను మిక్కిలివేగంగా నడుపుటకుగాను సాధ్యమవదు. అదే విధంగా బ్రాడ్‌గేజిల ప్రధాన మార్గాలపై పరుకుల రవాణాను క్రమేపీ తీసివేసి ఇంజనులను ప్రవేశపెట్టుట ద్వారా, అలాంటి పరుకులను కొనిపోవు గూడ్సురైళ్ల వేగాలను పెంచడం జరిగింది. ఈ పునాదిని దృష్టిలో వుంచుకుని ఈ రైల్వే భద్రతా రికార్డును గమనించవలసి వుంటుంది.

ప్రమాదాలు - భద్రత

రైల్వే ప్రమాదాలు తీవ్రమైన కారణాల పరంపర ఫలితంగా జరుగుతున్న సంఘటనల సముదాయమై వున్నాయి. వాటిలో అధికభాగం తేలే మంచుగడ్డలోని బయటికిరాని అంతర్భాగంవలె భూమి పుపరితలంలో దాగుకొని వుంటాయి. వాటిలో అధికభాగం భద్రత లేని పనుల, భద్రతలేని సాధనాల మూలంగా సంభవిస్తున్నాయి. ఇట్టి భద్రత లేని పనులను రైల్వే వుద్యోగులుగాని లేక ఇతర వ్యక్తులుగాని చేయటం జరుగుతోంది. సర్వసాధారణంగా, ఇంజను రోలింగ్ స్టాక్, సిగ్నలింగ్ లేక ఎలక్ట్రికలు బిగింపులకు సంబంధించిన భద్రత లేని సాధనాలు వాని సంరక్షణ పరిగా జరుగనందువల్లగాని లేక లోపంగల సామగ్రి మూలంగాగాని వుండవచ్చును. ఉద్యోగులు పని చేయుటలో లోపంవల్లగాని లేక పాలనావర్గం పొరపాట్లవల్లగాని సంరక్షణ సరిగాజరుగకుండా వుండవచ్చును.

ప్రాథమికంగా అట్టి పొరపాట్లు జరుగకుండా వుండుటకుగాను, రైల్వే పాలనావర్గం దాని ప్రక్రియలకు సంబంధించిన వివిధ రంగాలలో వినియోగించే నిమిత్తం యంత్రపరికరాలు, సంరక్షణ చర్యలు, రక్షణను కల్పిస్తాయి. ప్రతి యంత్ర సాధనంలేక సంరక్షణ చర్య దానిని నడుపుట లేక సంరక్షణ చేయుటపై మానవ మేధస్సు మరియు హస్తంపై నమ్మకం కలిగి వుంటాయని చెప్పవలసిన అవసరంలేదు. ఏలనగా ఆలాంటి యంత్ర పరికరాలు, సంరక్షణ చర్యలు నిర్ణీత విధంగా వినియోగించబడినప్పుడు లేక అమలు జరుపబడినప్పుడు మాత్రమే మంచి ఫలితం వుంటుంది. లేనప్పుడు అనగా విరిగా వినియోగించబడనప్పుడు లేక వాని సంరక్షణ సరిగా జరుగనప్పుడు, కొన్నిసార్లు భద్రతలేని పరిస్థితిని తెస్తాయి. ఈ విషయంనుండి రక్షణకోసమే మానవ అవయవాలను వివిధ కోణాలనుండి సమీపిస్తున్నాము.

శిక్షణ సౌకర్యాలు

సరియైన శిక్షణ మరియు తగిన నిబంధనల గూర్చి జ్ఞానం ప్రాముఖ్యతను గుర్తించినందువల్ల మాండలిక రైల్వేల అదీనంలో అనేక కేంద్ర శిక్షణ పాటశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. అలాంటి పాటశాల కొకదానిని రు. 26 లక్షల ఖర్చుతో సికింద్రాబాద్‌కు సమీపంలోని మౌలాలీలో ఏర్పాటు కాగలదు. ఈ పాటశాల ఈ రైల్వేకు చెందిన వుద్యోగుల శిక్షణ అవసరాలను తీర్చుటకుగాను వుద్దేశించబడింది. ఇది 1972 సంవత్సరం ప్రారంభ దశలో ప్రారంభం కాగలదు. అప్పటివరకు స్టేషను మాస్టరులు, గార్డులు మొదలైన ఆపరేటింగ్ వుద్యోగులు శిక్షణకు సంబంధించిన తరగతులకు హాజరగు నిమిత్తం తిరుచిరాపల్లి, భుసావల్‌లోని జోనులు శిక్షణ పాటశాలలకు పంపబడుతున్నారు. అలాగే డ్రైవరులను బెంగళూరు మరియు భుసావల్‌లోని శిక్షణ పాటశాలలకు, డీసెలు ఆపరేషనులో శిక్షణ ఇవ్వాల్సిన వారిని గుంటకల్ మరియు న్యూకట్నీలకు పంపటం జరుగుతోంది. మౌలాలీలో ఏర్పాటు చేయవున్న పాటశాల అన్ని తరగతుల వుద్యోగులను ఒకే శిక్షణా సంస్థ క్రింద తీసుకువస్తుంది.

భద్రతా కార్యక్రమం

దీనికదనంగా అనేక సంవత్సరాలుగా కాచిగుడా, బిట్రగుంట, ధార్వార్ మరియు బల్హారిలో భద్రతా క్యాంపులు నిర్వహించబడుతున్నాయి. ఆచ్చట ఉద్యోగులకు వారి విధి నిర్వహణలో పాటించవలసిన భద్రతా కార్యక్రమం విషయంలో ప్రత్యేక శిక్షణ యివ్వబడుతుంది. ఈ క్యాంపులలో అసిస్టెంటు స్టేషను మాష్టరులు, గార్డులు, డ్రైవరులు మరియు కేబిన్ మెన్ లాంటి ఆపరేటింగ్ ఉద్యోగులను ఒక వారం రోజుల పాటు ఒకే జట్టుగా చేయటం జరుగుతుంది. ఒక సీనియరు శిక్షకుని పర్యవేక్షణలో వారిలో వారు వారి సమస్యలను చర్చిస్తారు. ఇదివరకు జరిగిన ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషణ చేస్తారు. వారు పని చేయుటలో మెరుగైన అప్రమత్తతను పాటించడం ద్వారా భద్రతాయుత అలవాట్లను అమలు చేయుట ద్వారా ఆలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండుటకుగాను కృషి చేస్తారు. ఈ భద్రతా క్యాంపులు ఉపయోగకరమై నవిగా నిరూపించబడ్డాయి. ఉద్యోగులలో అధిక భాగం యిట్టి క్యాంపులలో శిక్షణను పొందారు. అయినప్పటికిని 1968 సంవత్సరంలో ఏర్పాటైన వాంపూ ఎంప్లాయీస్ సంఘం సిఫారసు ప్రకారం యీ క్యాంపులను కొనసాగించుటకు గాను తీవ్రంగా ఆలోచించబడుతుంది.

డివిజనులపై సేఫ్టీ కవున్సిలరులు మరియు అధికారులు నియమించబడ్డారు. వారి ముఖ్య విధి, రైళ్ల చలనంతో సంబంధం కలిగిన వివిధ శ్రేణుల ఉద్యోగులను విడివిడిగా కలుసుకొనుట, వారు పని చేస్తున్నప్పుడు గమనించుట, వారికి నిబంధనలను ఖచ్చితంగా పాటించవలసిన అవసరం గూర్చి విద్యావంతులుగా చేయుట, మరియు అవసరమైన చోట్ల వారిని సరిచేయుట, అయివున్నది. ముఖ్యమైన స్టేషనులలో సామూహిక సర్వులు, గోష్ఠులు జరుపబడుతున్నాయి. వాటిలో ఉద్యోగులు వారి భావాలను పరస్పరం స్వేచ్ఛగా తెల్పుకొంటారు. వారు భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలను నివారించుటకు గాను వారి సలహాలను యిస్తారు. ఈ రైల్వే ప్రధాన కార్యాలయంలో పరిపాలనా సౌధం గల సీనియరు అధికారి ఏర్పాటు ఉంది. ఆ అధికారి భద్రతా సంస్థ అన్ని కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహించాలో తెలియ చేయుటకు అవసరమైన ఉత్తర్వులిస్తారు. ఆ అధికారి విభాగం ఎంక్వయిరీ నివేదికలలో చూపబడ్డ ప్రమాదాల కారణాలను విశ్లేషణ చేస్తారు. భద్రతనుప్రచారం చేయుటకుగాను భద్రతకు సంబంధించిన అధికార నివేదికలను (బులెటిన్‌ల) కరపత్రాలను పోస్టరులను వగైరా జారీ చేస్తారు. భద్రతపై సీల్మలను ప్రదర్శిస్తారు. ఉద్యోగుల జట్లకు భద్రతపై ఉపన్యాసాలు యివ్వబడతాయి. క్లుప్తంగా చెప్పాలంటే భద్రతా సంస్థ చేయు విధులు, రైళ్లను నడుపుటలో భద్రతకు సంబంధించిన విషయమై ఆంతరంగిక తనికీ వంటివి. ఆ దృష్టిలో చూస్తే దాని కార్యక్రమాలు మిక్కిలి ఉపయోగవైనవే గాకుండా ప్రాముఖ్యతను కూడా కలిగి ఉన్నాయి.

సంచార భద్రతా వ్యాను

బ్రాడ్ గేజిపై పని చేయు ఉద్యోగులకు భద్రతా విషయాలపై దృష్టి సహిత విద్యను నేర్పుటకుగాను ఒక సంచార బ్రాడ్ గేజ్ భద్రతా వ్యానుకు ఈ రైల్వేపై ఇటీవల ప్రారంభోత్సవం చేయబడింది. ఇలాంటి వ్యానునే మీటరుగేజిపై కూడా త్వరలో ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. బాలసుబ్రహ్మణ్యన్
(ట్రాన్స్‌పోర్టేషను సూపర్వింటెండెంటు
భద్రతా విభాగం)



విజయవాడ రైల్వేస్టేషన్‌లో కొత్త ఆకర్షణ

విజయవాడ, నవంబరు 23 : రైల్వే ప్లాటుఫారంలో ముఖ్యమైన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేచోట రైళ్ల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులకు, ఆ రైళ్లలో వచ్చే బంధువులు, స్నేహితులకు స్వాగతం యిచ్చేందుకు ప్లాటుఫారం మీదికి వచ్చే పౌరులకు యివుడు ఒక చక్కని మాతన సౌకర్యాన్ని రైల్వే అధికారులు కలుగ చేశారు.

5, 6 ప్లాటు ఫారాలలో మధ్యలో ఒక పాంటెన్ దాని చుట్టూ విశ్రాంతి స్థలం ఏర్పాటు చేయబడిందని రైల్వే డివిజనల్ మేనేజరు శ్రీ ఆర్. శ్రీనివాసన్ ప్రకటిస్తున్నారు.

తూర్పు బుకింగ్ ఆఫీసు వద్ద 3వ తరగతి విశ్రాంతి హాలు విస్తరణ, ప్లాటు ఫారం మీద శాఖాపోర మాంసాపోర శాలల ఆధునికీకరణ, తారాపేట గూడ్సు షెడ్‌లో వస్తువులను భద్రపరుస్తూ విశాలమైన సౌకర్యం, గూడ్సు షెడ్‌కు చక్కని భవనం, వర్తకుల విశ్రాంతి గది, మొదలైన అదనపు సౌకర్యాలన్ని పూర్తి కావస్తున్నాయని పీటీలో ప్రయాణికులువ్యాపారస్తులు చాలా కాలంగా ఆందోళన చేస్తున్న సౌకర్యాలు సమకూరగలవు అని శ్రీ శ్రీనివాసన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టులతో కేంద్రం కలయికవల్లనే ఉపద్రవస్థితి
—కామరాజ్ ప్రకటన

మధురై, నవంబరు 23 : దేశంలోని నేటి కల్లోల పరిస్థితికి ప్రధాన కారణం కమ్యూనిస్టు పార్టీలవంటి వామపక్షాలతో కేంద్ర ప్రభుత్వం చేతులు కలపడమేనని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ విన్న ఇక్కడ జాతీయ విద్యార్థుల తమిళ అభివృద్ధి మండలి ముగింపు సభలో మాట్లాడుతూ అన్నారు.

కమ్యూనిస్టులు అధికారంలో ఉంటూ అరాచకాన్ని ప్రేరేపిస్తారనీ, అలాంటి కమ్యూనిస్టులతో కేంద్రం చేతులు కలుపుతున్నదనీ ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి అధ్వాన్నంగా ఉండడానికి కారణం— ప్రజలుపొరపాటుగాకమ్యూనిస్టు ప్రభుత్వానికిఅవకాశంఇచ్చడమేననీ, అధికారంలో ఉండి కమ్యూనిస్టులు చిక్కులను కలుగిస్తున్నారనీ అన్నారు. తమ ధర్మాలను నిర్వహించిన పిస్తున్న పోలీసులను మంత్రివదులను నిర్వవారే నిరోధిస్తున్నారన్నారు ఈఅరాచకం ఇవాళ రాష్ట్రాలకుకూడా ప్రాకుతున్న దన్నారు. రాజకీయ కారణాలుగా జరిపే హత్యలను ఎంత మాత్రం సహించే పీలు లేదన్నారు. రాజకీయ హత్యలు పెచ్చుపెరిగిపోతోంటే, దేశంలో పరిస్థితి ఎలాఉంటుందన్నారు.

ప్రజలమధ్య గల ఆర్థిక వ్యత్యాసాలు పోవాలని అంటూ. బెంగాల్‌లోను, ఇతర ప్రాంతాలోను అరాచకపరిస్థితికి కారణం యీ వ్యత్యాసాలేనని చేసేవాదన అన్నిసందర్భాలలోను విజం కాదన్నారు. చర్యలు తీసుకోవడంలో కేంద్ర, లేదా రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ అసమర్థతవల్లనే దేశంలో దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవేందుకే అధికారంలో ఉన్నవారు సోషలిజం అభ్యుదయ కార్యక్రమాల గురించి మాట్లాడుతున్నారని నిజం చెప్పేవారికి అభివృద్ధి నిరోధకులని ప్రచారం చేస్తున్నారనీ శ్రీ కామరాజ్ పేర్కొన్నారు. కేంద్రమే బలహీనంగా ఉన్నప్పుడు అరాచకాన్ని నిర్మూలించడానికి గట్టి చర్యలు ఎలా తీసుకోగలరన్నారు.

ప్రధాన మంత్రి ఆర్థిక సమస్య పరిష్కారానికి పథకాలను రూపొందించడానికి బదులు విప్లవం వస్తున్నదని చెబుతున్నారన్నారు. విప్లవం వస్తే, మొదట మధ్యతరగతివారే అమె ప్రధాన మంత్రి పదవికే అన్నారు. విప్లవంఅని చెప్పుతూ ప్రధాని భూస్వాములను తనకు లొంగవలసిందిగా బెదిరించవచ్చు కాని విప్లవంపేరుతో కోట్లాది సామాన్య జనాన్ని మోసగించ లేరన్నారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే తమ లక్ష్యమనీ, సామ్యవాద సమాజ నిర్మాణానికి తమ పార్టీ కృషి చేస్తున్నదని, ఇందుకు అనుగుణంగా వ్యవహరించే ఏ ప్రభుత్వాన్ని అయినా తమ పార్టీ సమర్థించగలదనీ పేర్కొన్నారు.

తమిళవాడుమ ప్రస్తావించి, నిరుద్యోగ సమస్య ప్రబలంగా ఉన్నదనీ, తమ భవిష్యత్తును గురించి విద్యార్థులు ఆందోళన చెందడం సహజమేనని అన్నారు.

కళాశాలలో తమిళంలో బోధన జరగాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావించి, ఇందుకు ఏ విద్యార్థి అభ్యంతరం చెప్పలేదనీ, కాని బోధన భాషను ఎంచుకునే స్వేచ్ఛ కావాలని వారు కోరారనీ శ్రీ కామరాజ్ అన్నారు. విద్యార్థులంతా తమిళాన్నే కోరుతున్నారని ముఖ్యమంత్రి విశ్వసిస్తే, వారికి స్వేచ్ఛ ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి అని ప్రశ్నించారు. హిందీతోపాటు ఇంగ్లీషు కూడా అధికార భాషగా కొనసాగగలదని స్పర్థియు నెహ్రూ హామీ ఇచ్చినట్లు, కళాశాలలో తమిళంతో పాటు ఇంగ్లీషు కూడా బోధన భాషగా కొనసాగగలదని ముఖ్యమంత్రి హామీ ఇవ్వాలని కోరారు.

దినఫలాలు

నూతన వ్యవహారాలకు: నవంబరు 24 మంగళవారం—మంచిది. 25 బుధవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: నవంబరు 24 మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది. (సౌమ్యయోగం మంచిది.) 25 బుధవారం—తిథి మంచిదికాదు. ఉదయం గం 6—24 వరకు నక్షత్రం మంచిది. (ఆనందయోగం మంచిది.) తరువాత మంచిదికాదు. (కాలదండయోగం సామాన్యం)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: నవంబరు 24—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో కొన్ని పనులు సులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో శ్రమ కలుగు తుంది. మీరు యిదివరకు జరిగిన వ్యవహారాలవల్ల యిప్పుడు యిబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగు తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు యిదివరకటికంటే బాగుంటాయి. శుభమాలలంగా వ్యయం జరుగు తుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

4 | 11 | 70 మంగళవారం
ఈ సం. 1892 మార్గశిర మాసం 3

మేషం

వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. అడంబరంకోసం వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. భరణినక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం

అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధు మిత్రులను కల్సుకొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. పుష్య మీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మఘానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య

అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితిబాగుంటుంది. నక్షత్రసాంగత్యం లభిస్తుంది. హస్త నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తులం

సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాలో నష్టం వస్తుంది. విశాఖనక్షత్ర జాతకులు సహజిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.. ప్రయాణాలు ఫలిస్తాయి.. మూలానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మకరం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది. ఆరోగ్యంబాగుండదు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు రావలసిన డబ్బు సమయానికి అందగలదు. బంధు మిత్రులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. ఉత్తరానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మీనం

వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

రష్యా, చైనాల వామపక్ష శక్తుల నిర్మూలన కృషి
శ్రీ నీలం సంజీవరెడ్డి ఉదాటన

అనంతపురం, నవంబరు 23 : ఉరవకొండలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తలసమావేశంలో శ్రీ నీలం సంజీవరెడ్డి పాల్గొన్నారు. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, ప్రగడ కోటయ్య, శ్రీ జి. సి. కొండయ్య, శ్రీ రామిరెడ్డి ఎం. పి., చిరంబరరెడ్డి, టి. రామచంద్రారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు. వీరు శ్రీ సంజీవరెడ్డి వెంట పర్యటనలో ఉన్నారు.

వ్యవస్థా కాంగ్రెసును పటిష్టం గావించే కార్యకర్తల సమావేశానికి శ్రీ వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీయుతులు నందా నారాయణప్ప ఎం.పి., ఎస్. వెంకటేశ్వర్లు, బప్పు, ఉలుకుందప్ప, నంజుండప్ప, పుల్లా ఓబ్జన, వేలూరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

దేశంలో గల రష్యా చైనా వామ పక్ష శక్తులను నిర్మూలించడానికితాము నాయకత్వం వహిస్తామని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ రంగా, శ్రీ కృపలానీ, శ్రీ వాజపేయీ వంటి నాయకులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనిమాసుస్తారన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం బాహాటంగా అవినీతికరమైన పనులను సమర్థిస్తున్నదన్నారు. రాష్ట్రానికి ఏమీ చేయలేక పోతున్నదన్నారు.

తాము ప్రకాశం పంతులు నాయకత్వంలో పని చేసి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాజెక్టులు ప్రారంభించామన్నారు. ఈ సంవత్సరం కార్యకర్తలు బాగా కృషి చేసి సభ్యులను చేర్పించాలన్నారు. 1972 ఎన్నికలలో వ్యవస్థా కాంగ్రెసు ఘన విజయం సాధించి, ఇందిరా గాంధి, బ్రహ్మానందరెడ్డిల నామరూపాలు లేకుండా చేయగలదన్నారు. రాష్ట్రపతి ఎన్నికలలో వారు తమను వ్యతిరేకించడానికి కుట్ర చేశారన్నారు.

వ్యక్తికంటే దేశం ముఖ్యమని ఆయన అన్నారు. నెహ్రూ, గాంధీజీ యిదే బోధించారు. ప్రజాస్వామ్యాన్ని మంట గలపకుండా అంతా పరిరక్షించుదాం అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తమకు యిచ్చిన స్వాగతానికి శ్రీ వెంకటసుబ్బయ్య కృతజ్ఞత చెప్పారు. కొండ కొండల సమావేశంలో శ్రీ సంజీవరెడ్డి యితర నాయకుల పరిచయం చేశారు

పార్లమెంటు సభ్యుడు శ్రీ రామిరెడ్డి ప్రసంగించారు.

వజకరూరులో నాయకుల ఊరేగింపు. బహిరంగ సభలో శ్రీ సంజీవరెడ

బెంగాల్‌లో ఉగ్రవాదుల చర్యలనిరోధం: రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేకాధికారాలు దఖలు

బిలుపై రాష్ట్రపతి శ్రీవి.వి.గిరిఆమోదముద్ర:

చటరూపేణా తక్షణమే అమలు

న్యూఢిల్లీ, నవంబరు 23: పశ్చిమబెంగాల్‌లో దౌర్జన్య కార్యకలాపాలను నిరోధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న తన ఆమోదం తెలిపారు

ఉగ్రవాదుల కార్యకలాపాలను అణచివేయడంలో రాష్ట్రప్రభుత్వానికి ఈ బిల్లు ద్వారా ప్రత్యేకాధికారాలు లభిస్తాయి.

పార్లమెంటు సభ్యులతో బాడిన పశ్చిమ బెంగాలువ్యవహారాల సంప్రదింపుల సంఘం ఈ బిల్లును గురించి ఇదివరకే చర్చలు జరిపింది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో చట్ట రూపం ధరించి ఈ బిల్లు తక్షణమే అమలులోకి వస్తుంది. దీని వేడు పార్లమెంటుకు వివేదించగలరని భావిస్తున్నారు.

ఇదివరకటి నేరనిరోధక చట్టానికి ఈ బిల్లు సవరించబడిన రూపంలో చెప్పవచ్చు. దుర్జన్య చర్యలలో పాల్గొన్నవారిని లేదా రాష్ట్ర ప్రభుత్వంపై దుర్జన్యానికి ప్రోత్సహించిన వారిని నిర్బంధంలోనికి తీసుకొనడానికి ఈ బిల్లువల్ల అధికారులకు అధికారం లభిస్తుంది.

డిటెన్యూలకు కొన్ని రక్షణలు కూడా దీని వల్ల లభ్యమవుతాయి. ప్రతి డిటెన్యూయొక్క వ్యవహారాన్ని ప్రభుత్వం నియమించే సలహా సంఘానికి నివేదించాలి. ఆ సంఘం నిర్ణయం తుది నిర్ణయంగా వుంటుంది.

నిహార్ ముఖర్జీ విమర్శ

కలకత్తా, నవంబరు 23: రాష్ట్రపతి నిన్న ఆమోదించిన పశ్చిమబెంగాల్ దుర్జన్య చర్యల నిరోధంబిల్లును సోషలిస్టు యూనిటీ సెంటర్ ప్రధాన కార్యదర్శి, ఎమిమి పార్టీల సంఘటన ప్రతినిధి శ్రీ నిహార్ ముఖర్జీ తీవ్రంగా ఖండించారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి, పోలీసులకు అపరిమితమయిన అధికారాలను యివ్వడానికి బిల్లు ఉద్దేశించబడినదని ఆయన అన్నారు

పి. డి. చట్టానికి కేరళ కాంగ్రెస్ విజ్ఞప్తి

కొట్టాయం, నవంబర 23: కేరళలో దుర్జన్యాల కార్యకలాపాలను నిరోధించడానికి నేరనిరోధచట్టాన్ని (ప్రివెంటిస్ డిటెన్షన్ వెంటనే ప్రవేశపెట్టాలని కేరళకాంగ్రెస్ రాష్ట్ర సంఘం నిన్న కోరింది.

—:o:—

విద్రోహచర్యలో పాలొనవద్దు

విద్యార్థులకు కూర్మాచారులు విజ్ఞప్తి

శ్రీకాకుళం, నవంబరు 23: శ్రీకాకుళం జిల్లా పండితుల సంఘం రామభద్రాపురంలో సమావేశమైంది. శాసన మండలి సభ్యుడు శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు అధ్యక్షత వహించారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ సింగరాజు రామకృష్ణార్యు విజయనగరం సమావేశంలో చేసిన ప్రకటనను శ్రీ కూర్మాచారి ఖండించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలో ఏ ఉపాధ్యాయుడూ కూడా అక్రమంగా అరెస్టు కావడం జరుగలేదన్నారు. విద్రోహ కార్యకలాపాలలో ఉన్ని వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. విద్రోహ కార్యకలాపాలలో పాల్గొనవద్దని ఉపాధ్యాయులకు శ్రీ కూర్మాచార్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. లక్ష్మీనాయుడు సమావేశం ప్రారంభించారు. పాఠశాలలో భాషల బోధన విషయమై చర్చను శ్రీ మంగిపూడి కృష్ణమూర్తి ప్రారంభించారు.

క్రాప్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, సెకండరీ ఉపాధ్యాయులు, బి. ఇడి. ఉపాధ్యాయుల ప్రతినిధులు సమావేశంలోపాల్గొన్నారు.

ఉపాధ్యాయులలో సమైక్యత ఉండవలసిన అవసరాన్ని శ్రీ బి. జె. నాయుడు వివరించారు.

శ్రీ సుబ్బరాయశాస్త్రి వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్‌ల వలనదేశంబలహీనమౌతున్నది

ప్రధాని ఆరోపణ: "అవిభక్త కాంగ్రెస్ వైఫల్యం వలననేయువకులు నక్సలైటుగామారారు"

న్యూఢిల్లీ, నవంబర్ 23 : దేశంలో ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక ప్రగతి సాధనకు నిరోధించాలని సిద్ధాంత విద్రోహ శక్తులు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న విమర్శించారు.

తమ భవనములోని మైదానంలో నిన్న 5 వేల మంది కొత్త కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ జనసంఘం, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం, యిదే విధమైన తదితర సంస్థలు మతం పేరిట, కమ్యూనిజం వ్యతిరేకత్వం పేరిట దేశాన్ని బలహీనపరచడానికి ప్రయత్నం చేస్తున్నాయి అని ఆవిడ నిన్న స్పష్టంగాచెప్పారు.

ఈ సంస్థలు ప్రజాస్వామ్యానికే ప్రమాదం తెచ్చి పెడుతున్నాయి. జనసంఘం, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వంటి సంస్థల దాడిని ఎదుర్కొనటానికి కాంగ్రెసు కార్యకర్తలు సన్నద్ధం కావాలి. వీటిని సాహసోపేతంగా ఎదుర్కొంటూ సోషలిజం సాధనకై అవసరమైతే ప్రాణాన్నికూడా త్యాగం చేయటానికి సిద్ధపడాలి అని ఆవిడ ఉద్బోధించారు. మన ప్రాణాలనైనా త్యాగం చేయగలం గాని విధానాలను మార్చుకోనజాలం అని ప్రధాని మంత్రి స్పష్టం చేశారు.

ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ప్రజా శ్రేయస్సు కోసరం కాదని పెట్టుబడిదారులు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, వార్తాపత్రికల యజమానులు, తదితర స్వార్థపరులు నిరంతర ప్రచారం చేస్తున్నారు. వారు కోరుకుంటున్న దానికి వ్యతిరేకంగా జరుగుతున్నదని చెప్పే ధైర్యం వారికి లేదు. అందుచేత వార్తాపత్రికలద్వారా ప్రభుత్వ చర్యలు ప్రజా వ్యతిరేక చర్యలని విమర్శిస్తున్నారు అని శ్రీమతి గాంధి అన్నారు.

పశ్చిమబెంగాల్ తదితర ప్రాంతాలలో పట్టభద్రుల కార్యకలాపాలు గురించి శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ప్రస్తావించి అవిభక్త కాంగ్రెసులో అనేకమంది యువకులకు విశ్వాసం సడలి చేతనే వారు ఆయుధాలు ధరించి దేశంలో సాయుధ విప్లవం సాధించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు

మనం శాంతియుతంగా కృషి చేసి కొంత ప్రగతి సాధిస్తే తప్ప వారు చేసే సాయుధ ప్రయత్నం తప్పు అని ఋజువు కాయటం కష్టం అని శ్రీమతి గాంధి అన్నారు.

—:o:—

పెట్రోలు పోసుకొని నిప్పు అంటించుకుని ఒకని మృతి

విజయవాడలో

విజయవాడ, నవంబరు 23 : పెట్రోలు పోసిన గంటలలో వళ్ళు కాలిపోయి చివ్వ దామోదరరావు అనే 22 సంవత్సరాల వ్యక్తి నిన్న ఉదయం యిక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు.

సీతారామపురంకు చెందిన యీ వ్యక్తి నిన్న ఉదయం 8-30 గంటలకు తనమీద పెట్రోలు పోసుకుని నిప్పు అంటించుకున్నాడని అక్కడున్న జనం అది చూసి మంటలార్పేలోగా వెంటనే ఆసుపత్రికి తీసుకుని వెళ్ళటం తెలుసా ంది.

ఆసుపత్రిలో చేరిన ఒక గంట సేపటికి తను మరణించాడు.

పెట్రోలు పోసుకుని నిప్పు అంటించుకోవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో యింకా తెలియరాలేదు.

సోవియట్ కాలంలో కన్నబిడ్డలనే తిన్నకరువు రష్యన్ దైన్య స్థితి

మాస్కో, నవంబర్ 23 : రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సోవియట్ యూనియన్‌లోని ఉక్రేన్ రాష్ట్రపు రైతులు ఆకలి బాధకు తాళలేక తమ బిడ్డలనే చంపి తిన్నారని, అటువంటి సమయంలోకూడా రష్యా తమ స్టాలిన్ నీతికి నేషన్ కార్డులు యివ్వటానికి నిరాకరించారని సోవియట్ యూనియన్ మాజీ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ వెల్లడించారు.

క్రుశ్చేవ్ స్మృతులు పేరిట స్టెర్న్ పత్రిక నిన్న ప్రచురించిన వ్యాసంలో మాజీ నియంత స్టాలిన్ అతి తంగా విరచించారు.

1964లో పదవీచ్యుతుడయిన తరువాత శ్రీ క్రుశ్చేవ్ బహిరంగంగా నిన్న వెల్లడించటం యిదే మొదటిసారి. క్రుశ్చేవ్ స్మృతులను స్టెర్న్ పత్రిక బిటన్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీలలో ఏక కాలంలో ప్రచురించింది. ఈ స్మృతులను తమ రచించలేదనీ శ్రీ క్రుశ్చేవ్ చెప్పినట్లు టాస్ వార్తా సంస్థ పోయిన వారం ప్రకటించింది.

ఉక్రేన్‌లో క్షామం గురించి స్టాలిన్‌కు క్రుశ్చేవ్ చెప్పగా రష్యా నియంత కోపోద్రిక్తుడైనాడట.

ఉక్రేన్‌లో మానవ శవాలు చెల్లాచెదురుగా పడి ఉండేవి. ఒక తల్లి తన బిడ్డను చంపి తినడానికి ఆయత్తమవుతున్నట్లు తాను చూచానని పార్టీ అధికారి ఒకరు తెలిపారు.

ఉక్రేన్‌లో ధాన్యాన్నంతా నగరాలకు సరఫరా చేశారు. ఉక్రేన్‌లో ఆకలి బాధ ఉన్నదని స్టాలిన్ మరుసటి ఒప్పుకోలేదు.

1933 లో పరిస్థితి నగరాలలో తిండి కోసరం గ్రామీణ ప్రాంతాలను తిండి లేకుండా మాడ్చటమే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్టాలిన్ విధానంగా ఉండేదని స్టెర్న్ పత్రికలో ప్రచురితమైన క్రుశ్చేవ్ స్మృతులలో పేర్కొనబడింది.

గుడివాడలో ఎన్. సి. సి. వార్షికోత్సవం

గుడివాడ, నవంబర్ 23 : ఆంధ్ర 17వ బెటాలియన్ ఎన్. సి. సి. 22వ వార్షికోత్సవం ఎ. ఎన్. ఆర్. కళాశాల ఆవరణలో నిన్న సాయంత్రం జరిగింది.

డాక్టర్ గుర్రాజు హోమియోపతి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. కుటుంబరావు ఎన్. సి. సి. కేడెట్లు గౌరవ వందనం స్వీకరించారు. లెఫ్టినెంట్ ఎ. సి. చంద్రశేఖరరావు కేడెట్లు విన్యాసాన్ని నిర్వహించారు. మేజర్ కె. ఎన్. బాబు ఎన్. సి. సి. దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించి, ప్రముఖుల సందేశాలను చదివారు.

బాయొనెట్ పోరాటం, డ్రిల్లులలో వివిధ కళాశాలలకు చెందిన ఎన్. సి. సి. విద్యార్థులు పాల్గొన్నారు. ఎ. ఎన్. ఆర్ కళాశాల కేడెట్లు శత్రువుపై ఏ విధంగా ఎదుర్కొన్నదీ ప్రదర్శించారు. కేడెట్లు సామూహిక వ్యాయామ ప్రదర్శన జరిపారు. పోటీలలో గెలిచిన వారికి బహుమతి ప్రదానం జరిగింది. ఈ పోటీలలో ధర్మ అప్పారావు కళాశాల నూజివీడు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తణుకు, గుడివాడల్లో, పామర్రు శిక్షణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, స్థానిక ఎన్. సి. ఎన్. ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలలకు చెందిన కేడెట్లు పాల్గొన్నారు. (స్వ.వి.)

—:o:—

తూర్పు ప్రాంతం సమస్యలు

గవర్నర్లతో ప్రధాని సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 23 : తూర్పు ప్రాంతం సమస్యల గురించి ఆ ప్రాంత రాష్ట్రాల గవర్నర్లతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సమాలోచనలు జరిపారు.

అస్సాం, నాగాభూమి గవర్నరు శ్రీ బి. కె. నెహ్రూ మణిపూర్, త్రిపుర లెఫ్టినెంట్ గవర్నరులు శ్రీ బి. కె. కోహ్లి, శ్రీ ఎ. ఎల్. డయాస్, హోం శాఖల మంత్రి శ్రీ కె. సి. పంత్ ఈ సమాలోచనల్లో పాల్గొన్నారు.

నరసారెడ్డి, చౌకైదు ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, నవంబరు 23: తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి నిన్న సాయంత్రం బుల్లెట్ మండి ఢిల్లీకిబయలుదేరి వెళ్ళారు.

విమానాశ్రయంలో శ్రీ చొక్కారావు విలేకరులతో మాట్లాడుతూ, గోదావరిదిగువ కరీంనగర్ జిల్లాలో పెచంపాడు ప్రాజక్టు నిర్మాణ కార్యక్రమం త్వరితంగా జరగటానికై అదనపు నిధులు మంజూరు చేయటం గురించి తాను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్‌తోనూ, ప్రణాళికా సంఘం సభ్యులతోనూ గట్టిగా వత్తిడి తలమని తెలియజేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కూడా తాము లాంచనంగా కలుసుకోగలమని వారు తెలిపారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టపరమైన అధికారాలు యిచ్చే సమస్యకు తమ ప్రస్తుత ప్రయాణానికి సంబంధంలేదని కూడా ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చొక్కారావు తెలియ జేశారు. ఈ సమస్యపై కొంతకాలం నుండి కేంద్ర ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని ఆయన అన్నారు. ఈ విషయంలో తుది నిర్ణయం చేయటానికి ముందు కేంద్ర ప్రభుత్వం అన్నివర్గాల వారితో సంప్రతింపులు జరుపగలదని శ్రీ చొక్కారావు అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రత్యేక తెలంగాణా కోర్కె విషయంలో సిద్దిపేట ఎన్నిక ఫలితం కేంద్రంపై ఎటువంటి ప్రభావాన్ని కలుగజేయలేదని కూడా శ్రీ చొక్కారావు అన్నారు.

సిద్దిపేటలో కొత్త కాంగ్రెసు అభ్యర్థిపై తెలంగాణా సమితి అభ్యర్థి పెద్ద వెంజారిటీతో గెలవటంబట్టి చూస్తే కొత్త కాంగ్రెసు పార్టీ ఎంతైనా సమన్వయం చేయవలసిన అవసరం వున్నట్లు కనిపిస్తున్నదని శ్రీ నరసారెడ్డి అన్నారు.

మద్రాసు నవంబర్ 23 : కేరళలోని కొట్టక్కల్‌లో ఆయుర్వేద వైద్యం చేయించుకొనుటానికై రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఢిల్లీనుండి మద్రాసుకు విమానంలో వచ్చారు.

రైల్వే ఉద్యోగుల కష్ట నిష్ఠూరాలు

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుకు విజ్ఞాపన

విజయవాడ, నవంబరు 23: దక్షిణ రైల్వేలో యిప్పుడున్న ప్రమాణాల ప్రకారం విజయవాడ డివిజన్‌లో రిపేరు, మెకానికల్ సిబ్బందిని పెంచాలని 1వ తరగతి ఉద్యోగులకు 3వ తరగతికి ప్రమోట్లు కావటానికి పూర్తి అవకాశాలుండాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ విజయవాడశాఖ తరపున దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎం. ఇ. లీకి ఒక మెమోరాండం సమర్పించారు.

డివిజనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ శ్రీ లీకి పుష్పమాల సమర్పించారు. స్టోరు ఇన్యూఅల్కు, టూల్‌చెక్కర్లకు రైల్వేబోర్డు ఆమోదించిన గ్రేడులు అమలు చేయాలని రాజమహేంద్రవరం సిబ్బందికి ఇన్సెంటివ్ సీజన్ టిక్కెట్లను తిరిగి ప్రవేశపెట్టాలని, సిగ్నలర్లు, పీనియారిటీ త్వరలో నిర్ణయించాలని వరుసగా ఆరు వేలు సర్వ పున్న తాత్కాలిక సిబ్బందికి ప్రాసెస్, సెలవు సౌకర్యం కలిగించాలని, అనారోగ్య కారణాలవల్ల పనిచేయలేని ఉద్యోగులకు త్వరలో పునరావాసం ఏర్పాటు చేయాలని పనిభారాన్నిబట్టి గుమాస్తాల సంఖ్య పుండాలని యీ డివిజన్‌లో టిక్కెట్ల కలెక్టర్ల పదవులలోని ఖాళీలకు ఆ కాడర్‌లో పని చేస్తామని కోరుకున్న ఉద్యోగులకు రిజర్వుచేసి పుంచాలని ఆ మెమోరాండంలో కోరారు.

—:o:—

కైరో, నవంబరు 23: ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్‌సాదత్ 32 మంది మంత్రులతో కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేశారు.

మహారాష్ట్ర ఉద్యోగుల సమ్మె విరమణ

బొంబాయి, నవంబరు 23: 12 రోజుల నుండి సమ్మె జరుపుతున్న మహారాష్ట్ర ఉద్యోగులు నిన్న తమ సమ్మెను విరమించారు. వేటిండి పీరు పనులలో చేరుతారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులెవరినైనా ప్రభుత్వం చర్య తీసుకొనబడదని తాము హామీ యిచ్చినట్లు ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగులు కోరుతున్న కోర్కెలపై చర్చలు తిరిగి ప్రారంభింపబడుతాయని తాము ఉద్యోగుల సంఘ నాయకులకు హామీ యిచ్చినట్లు కూడ తమ ప్రకటనలో శ్రీ నాయక్ పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విధులకు గైర్‌హాజరైన కాలానికి జీతం యివ్వబడుతుందని కూడ ముఖ్యమంత్రి అన్నారు.

సమ్మె విరమించాలని ఉద్యోగులు చేస్తున్న నిర్ణయాన్ని వేటి ఉదయం తమకు తెలిపినట్లు ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం జైలులోవున్న సమస్యా నాయకులు శ్రీకార్ణిక్, శ్రీ గుల్టీలతో చర్చలు జరిపిన అనంతరం శ్రీ రాజీనామా నిర్ణయాన్ని ముఖ్యమంత్రికి తెలిపారు. అయితే శ్రీ గుల్టీ, శ్రీ కార్ణిక్‌లు ముఖ్యమంత్రితో చర్చలు జరిపే వరకు సమ్మె విరమణ నిర్ణయం ప్రకటించలేదు. వీరు ముఖ్యమంత్రితో సంభాషణలు జరుపటానికి వీలుగా వీరిరువురిని విన్న పాయంత్రం జామీనుపై విడుదల చేశారు.

మహారాష్ట్ర బంద్ సంకల్పం విరమణ

బొంబాయి, నవంబర్ 23 : ఈ నెల 24వ తేదీన తాము జరుపదలచిన మహారాష్ట్ర బంద్‌ను, రాష్ట్రప్రభుత్వోద్యోగుల సమ్మె విరమణ దృష్ట్యా ఉపసంహరించుకొన్నట్లు బొంబాయి కార్మిక సంఘాల కార్యాచరణ సంఘం నిన్న ప్రకటించింది.

మద్రాసులో కుండపోతగా వర్షాలు

నగరంలోను, శివార్లలోను 80 వేల మంది ప్రజల నిరాశ్రయం: ఇదరి మృతి

మద్రాసు, నవంబరు 23: మద్రాసు నగరంలోను, శివార్లలోను నిన్న నాలుగు గంటల సేపు కొండపోతగా వర్షం కురియడంతో 80 వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయినారు.

క్వీన్స్ గార్డెన్స్ ప్రాంతంలో వరద నీటిలో ఇద్దరు మునిగిపోయినట్లు తెలిసింది.

నిన్న ఉదయం 8.30 నుంచి సాయంకాలం 5.30 వరకు దాదాపు 14 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

వర్షపు నీరు మురికి వాడలో పొంగి పొరలడంతో అక్కడి ప్రజలు ఇండ్లను ఖాళీ చేసి కార్పొరేషన్ పాఠశాలల్లోను, ఇతర ప్రభుత్వ భవనాలలోను తలదాచుకుంటున్నారు. మద్రాసు కార్పొరేషన్‌వారు వర్షబాధితులకు ఆహారం పొట్లాలను పంచిపెట్టారు.

తమిళనాడులో నిన్నంతా వాతావరణం దాదాపు మామూలుగానే వున్నది. నేడు తిరిగి తీవ్రస్థాయిలో వర్షం వచ్చింది. ఈశాన్య ఋతుపవనాల ప్రభావం కోస్తా తమిళనాడుపై ఎక్కువగా వున్నది.

విమానాల మళ్ళింపు

వాతావరణం బాగా లేని కారణంగా బెంగుళూరు మళ్ళించబడిన ఢిల్లీ—మద్రాసు కారవెల్ విమానం నిన్న మధ్యాహ్నం 2.35 గంటలకు తిరిగి మీనంబాకం విమానాశ్రయంలో దిగుతోంది. మధ్యాహ్నం 3.25 గంటలకు ఢిల్లీ తిరిగి వెళ్ళిన ఈ విమానంలో కేంద్రమంత్రులు శ్రీ సత్యనారాయణ సిన్హా, ఐ. కె. గుజ్రాల్, డి. ఆర్. చవాన్, సంస్థాకాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి తారాకేశ్వరీసిన్హా వున్నారు.

క్రికెట్ ఆట నిలిపివేత

మద్రాసు, ఆంధ్ర జట్లమధ్య ఇక్కడి జరుగవలసివున్న రంజీట్రోఫీ క్రికెట్ రెండవ రోజుగా నిన్నకూడా భారీ వర్షాలమూలంగా జరుగ లేదు.

—:o:—

శివ, పార్వతుల విగ్రహాల చోరీ

అరమేల గ్రామంలో

కడప, నవంబర్ 23 : కమలాపురం తాలూకాలోని అరమేల గ్రామంలో పంగ పేశ్వరస్వామి దేవాలయంలోగల 500 సంవత్సరాల నాటి పార్వతీపరమేశ్వరుల విగ్రహాలను ఎవరో తస్కరించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి పిర్యాదుపై పురపక్కిరి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



కనరా స్ప్రింగులు

దృఢంగా వుంటాయి

-ఎందుకంటే మాకు అవసరమైన ఉక్కు మిశ్రమాన్ని మేమే తయారు చేసుకుంటున్నాము

కనరా స్ప్రింగులు పటిష్టంగా, శక్తివంతంగా వుంటాయి. దిగుమతి చేసిన ఉక్కుతో చేయబడిన స్ప్రింగులకంటేను యివి ఎక్కువ ఏళ్లు మన్నుతాయి. అమెరికను లేక ఐరోపియను రాజవీధులలాగ సమంగా వుండని అంటే ఎగుడు దిగుడుగా, ఎత్తు పల్లాలుగా వున్న రోడ్లు, ప్రదేశాలలో వెళ్తున్నప్పుడు శిక్షను అనుభవించడానికే అవి తయారు చేయబడ్డాయి.

కనరా వర్క్‌షాపులలో మాకు అవసరమైన మేలైన ప్రత్యేకమైన ఉక్కు మిశ్రమాన్ని మేమే తయారుచేసుకుంటాము. అందుకే ఈ స్ప్రింగులు శ్రేష్ఠంగా, ఎటువంటి కుదింపులనైనా ఓర్చుకోగలిగి వుంటాయి. స్ప్రింగులు తయారుచేసే పరిశ్రమను 1942లో మేమే ప్రప్రథమంగా స్థాపించాము. అప్పట్నుంచీ ఈ పరిశ్రమలో మాదే అగ్రస్థానం.

ది కనరా వర్క్ షాప్స్ లిమిటెడ్
కొడియల్‌బైల్, మంగళూరు-3.

అమితంగా చక్కెర నిల్వలు: చెరకును ఆడె వీలులేని స్థితి

సహకార చక్కెరఫ్యాక్టరీల హెచ్చరిక: తక్షణ చర్యకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

విశాఖపట్టణం, నవంబరు 23: రాష్ట్రంలో అమితంగా గల చక్కెర నిల్వల పట్ల సహకార చక్కెర ఫ్యాక్టరీల యజమానులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీల నిర్వహణ సమావేశం నిన్న ఇక్కడ రాష్ట్ర సహకార చక్కెర ఫ్యాక్టరీల శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షతనుజరిగింది.

ఇంతవరకు కని విని ఎరుగనంతగా చక్కెర నిల్వ ఉండిపోయిందనీ, గిడ్డంగులన్నీ చక్కెరతో నిండిపోయాయనీ, ఈ ఏడాది ఉత్పత్తి అయ్యే చక్కెరను నిల్వ చేయడానికి స్థలం లేదనీ ఈ సమావేశం ఒక తీర్మానంలో పేర్కొంది. ఈ నిల్వల సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం చర్య ఏదీ తీసుకోనందుకు ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ నిల్వలపై చెల్లించవలసిన అధిక వడ్డీతోపాటు,నిల్వచేయడానికి వీలులేని పరిస్థితి వల్ల ఇప్పుడు చెరుకు ఆడే కార్యక్రమాన్ని చేపట్టే వీలులేకుండా పోగలదని పేర్కొన్నారు. చెరకు అధికారానికి మరోమార్గం లేనందున, ఉత్పత్తిదారులు నాశనం కావడం తప్ప గత్యంతరం ఉండదన్నారు.

పల్నాడు సహకార చక్కెర ఫ్యాక్టరీలో 10,500 టన్నులు చక్కెర నిల్వ ఉంది. దీనిలో 68 శాతం గత ఏడాది ఉత్పత్తిలోనిది.

ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోని ఇతర చక్కెర ఫ్యాక్టరీలలో పరిస్థితి కూడా ఇంత కన్నా మెరుగుగా లేదని పేర్కొన్నారు.

శ్రీ భగవంతరావు మాట్లాడుతూ, చక్కెరకు సంబంధించి దేశం మొత్తం మీద అవాంతర పరిస్థితులను ఎదుర్కొనడానికి నిల్వ చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవి వరకటినుంచీ ఒత్తిడి చేస్తున్నదనీ, ఇందుకు కేంద్రం ఇదివరలో సముఖతను వ్యక్తం చేసిందనీ చెప్పారు.

ఈ విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే చక్కెర పరిశ్రమ నాశనం కాగలదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

టోకు వ్యాపారస్తులుగా వ్యవహరించడానికి ఫ్యాక్టరీలకు అనుమతి ఇస్తే, జోరుగా అమ్మకాలు జరిగే విధానాన్ని అవలంబించగలవని పేర్కొన్నారు.

—:o:—

త్రివేంద్రం, నవంబరు 23: ప్రజల క్షేమం దృష్ట్యా కనీసం పెద్దపెద్దమార్పుల పరీక్షలవైనా జాతీయం చేయవలసిన సమయం వచ్చిందని కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ బలరామ్ నేడు ప్రకటించారు.

వేకనూరు హత్యకేసు

పోలీసు కుక్కల రాక

బందరు, నవంబరు 23 : దివి తాలూకా వేకనూరులో జరిగినదారుణ హత్య సంధర్భంగా సాగుతున్న దర్యాప్తుకు తోడ్పడడానికి హైదరాబాదునుండి రెండు పోలీసు కుక్కలను తెప్పించారు. ఆ గ్రామంలో బాలకృష్ణ అనే వ్యక్తిని అమానుషంగా నరికి చంపడం జరిగింది.

చనిపోయిన వ్యక్తి ఒక కాలును కుక్కలు గుర్తించాయని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేస్తున్నారు.

బాలకృష్ణ విరోధులు బాలకృష్ణశరీరాన్ని ముక్కలుగా నరికి లంక భూములో పారవేయడం జరిగి ఉంటుందన్నారు.

పాత కక్షలు కారణం గావచ్చునన్నారు. తల, మరి కొన్ని అవయవాలు ఇంకా లభించవలసి ఉందన్నారు. అయితే అతిని కాలికి కడియం ఉన్నందున అతనిని గుర్తించడం జరిగిందన్నారు. నిందితులుగా పేర్కొనబడిన నలుగురు ఇంకా పరారీలో ఉన్నట్టు తెలుస్తున్నది. కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయరామారావు ఆ గ్రామానికి వెళ్లి వచ్చారు కూడా. (స్వ.వి.)

—:o:—

మీసాల పోటీ

మెర్కారా, నవంబర్ 23 : జిల్లా పోలీసు క్రీడోత్సవాలసందర్భంగా నేడు ఇచ్చట ఒక మీసాల పోటీ జరిగింది.

కూర్గు ప్రాంతంలో పురుషులు మీసాలకు ప్రసిద్ధికెక్కినవారే అయినప్పటికీ, ఈ పోటీలో నలుగురే పాల్గొన్నారు.

అందరికంటే పెద్ద మీసాలున్న కుశలప్పకు బహుమతి యిచ్చారు.

తూరు పాక్ ప్రభుత్వ ప్రకటన

ఢాకా, నవంబర్ 23 : ఇటీవల పాకిస్తానులో సంభవించిన ఉప్పెనలో సుమారు 1,54,720 మంది మరణించినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది. అయితే ఉప్పెనలో 10 లక్షల వరకు మరణించిన ఉంటారని అధికారవర్గాలవారు అంచనా వేస్తుంటారు

కండక్టర్ల బకాయిలు

గన్నవరం సమితి బి. డి. ఓ. వాగ్దానం

గన్నవరం, నవంబరు 23 : కృష్ణా జిల్లా గన్నవరం సమితికి చెందిన సంచాయితీ సమితి పిటశాలలలో పని చేస్తున్న కండక్టర్లకు 1968 నుంచి 1970 మార్చి నెలవరకు ప్రావిడెంటు ఫండు అనే పేరుతో కరువు భత్యంలో 50 శాతము మినహాయించుట జరిగింది. కండక్టర్లకు పి. ఎస్. ఖాతాలు లేవు.

వీరికి మినహాయించిన సొమ్మును చెల్లించాలని కోరుతూ సమితి రిజిస్ట్రర్డు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులైన శ్రీయుతులు నత్తు నాగలింగం, పెద్ది వెంకటరత్నం, పి. వి. ఎల్. నరసింహారావు, ప్రసాదరావులు బి. డి. ఒ.కు వినతి పత్రం సమర్పించారు.

ఈ బకాయిలు చెల్లింపుకై తగు సప్లిమెంటరీ పేబిల్లులు తయారు చేయుటకు ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేస్తానని ఛార్జి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ అబ్దుల్ మోబీ ప్రతినిధి వర్గం వారికి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

—:o:—

కర్నూలులో ఈతకొలను

కర్నూలు, నవంబరు 23: ఆరులక్షలరూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈతకొలను మొదటి దశ కార్యక్రమం సాగుతున్నది. ఇది దక్షిణ భారత దేశంలోకల్లా పెద్దదిగా పేర్కొనబడుతున్నది.

గినీపై పోర్చుగీస్ దళాల దురాక్రమణ

రాజధాని కొనాక్రిలో తీవ్ర పోరాటం: గినీ విజ్ఞప్తిపై భద్రతామండలి సమావేశం

అబిడ్‌జాన్ నవంబర్ 23 : పోర్చుగీస్ దళాలు తమ దేశంపై దురాక్రమణ చేసినవని, ఈ దళాలను తమ సైనికదళాలు ఓడించి బంధించినవని గినీ అధ్యక్షుడు సికౌటురే నిన్నరాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

గినీ పరిస్థితిపై దర్శించడానికి భద్రతామండలి నేడు సమావేశమవుతున్నది.

ఆఫ్రికాలో పోర్చుగీసు వలస ప్రాంతమైన గినీ, స్వతంత్ర దేశమైన గినీ ఉన్నవి. స్వతంత్ర దేశమైన గినీకి సికవుటురే అధ్యక్షుడు. ఇవి రెండు ఇరుగు పొరుగున ఉన్న దేశాలు.

పోర్చుగీసు కిరాయి దళాలు విదేశీ నౌకలలో వచ్చి తమ రాజధాని కొనాక్రిలో ప్రవేశించినవని తన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఈ దళాలు ప్రయత్నించినవని, కాని గినీ సైనిక దళాలు, దురాక్రమణ దారులను తోడించి బంధించినవని అధ్యక్షుడు సికవుటురే రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

పోర్చుగల్ దురాక్రమణ వల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చించడానికి భద్రతా మండలిని వెంటనే సమావేశ పరచాలని సమితిలో గినీ ప్రతినిధి, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

ఇదిలా ఉండగా గినీ అధ్యక్షుడు తన ప్రకటనలో క్రింది విధంగా తెలియజేశారు.

పోర్చుగీస్ దళాలు నిన్న ఉదయం కొనాక్రిలో ప్రవేశించి పొరులపై కాల్పులు ప్రారంభించాయి. వీరిని తీసుకు వచ్చిన విదేశీ నౌకలు గినీ ప్రాంతీయ జలాలలోనే ఉన్నవి. పోర్చుగీసు సామ్రాజ్య వాదులను యూరపియన్, ఆఫ్రికన్ కిరాయి దళాలను తీసుకు వచ్చారు.

గినీ ప్రజలు తమ భూభాగాన్ని కాపాడుకొనడానికి పోరాటం సాగిస్తున్నారు. ప్రజలంతా ఆయుధాలు చేపట్టి యుద్ధం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజధాని కొనాక్రి నగరంలో పోర్చుగీసు కిరాయి మూకలకు, ప్రభుత్వ సైనిక దళాలకు మధ్య నిన్న భీకరంగా పోరు జరిగింది.

కిరాయి దళాల సైన్యాధికారి కెప్టెన్ ఎంబాయిస్ ఫెర్నాండోను ప్రభుత్వ దళాలు బంధించాయి. పోర్చుగీసు గినీ రాజధాని అయిన బిసావు నుంచి గినీపై దురాక్రమణకు వచ్చిన ప్రతి కిరాయి సైనికునికి 2 లక్షల 50 వేల రూపాయిల కిరాయి చెల్లించారని ఆ కెప్టెన్ చెప్పాడు.

గినీపై పోర్చుగల్ జరిపిన దురాక్రమణ గురించి సికవుటురే అన్ని ఆఫ్రికన్ దేశాల ప్రభుత్వాలకు టెలిగ్రాములు పంపి, వారి సహాయం కోరారు.

పోర్చుగీసు గినీ నుంచి సుమారు పది యుద్ధ నౌకలు గినీ ప్రాంతీయ జలాలలోకి వచ్చాయి. వీటిలో అనేక వందల మంది కిరాయి సైనికులు వచ్చారు.

ఈ దురాక్రమణ దాడికి కొన్ని దేశాల ప్రభుత్వాలు కలసి కుట్ర పన్నినవని కిరాయి సేనల నాయకుడు కమాండర్ ఫెర్నాండో గినీ ప్రభుత్వాధికారులకు చెప్పాడు.

గినీ ప్రభుత్వం కుట్ర పన్నిన దేశాల పేర్లను వెల్లడించలేదు.

పోర్చుగల్ ఖండన

తమ దళాలు గినీ రాజధానిపై దురాక్రమణ జరిపినవని గినీ ప్రభుత్వం చేసిన ప్రకటన నిజం కాదని, ఆ దాడిలో తమకుఎలాంటి సంబంధం లేదని సమితిలో పోర్చుగల్ ప్రతినిధి నిన్న ఒక ప్రకటన చేశారు.

నెల్లూరులో రు. 4 లక్షలతో జరీ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

రాష్ట్రప్రభుత్వం అమోదం: సహకార రంగంలో సంఘం రిజిస్ట్రేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23 : నెల్లూరులో సహకార రంగంలో నాలుగు లక్షల రూపాయల పెట్టుబడితో జరీ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్వాటుచేసే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

ఈ పథకాన్ని అమలు చేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ జరీ ఉత్పత్తి సహకార సంఘం (నెల్లూరు) అనే పేరుతో ఒక సహకార సంఘాన్ని రిజిస్టరు చేశారు.

ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రు 2.99 లక్షలు మంజూరు చేసింది. సొసైటి వాటా ధనం క్రింది రు 60 వేలు వసూలు చేసింది. ఇంకో 40 వేల రూపాయలను వసూలు చేయదలచారు.

ఇందుకోసం నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 21,680 చదరపు అడుగుల స్థలాన్ని ఎన్నిక చేశారు. ఈ స్థలం అనుకూలంగానేగాక నెల్లూరు—వుడ్రాఫ్ ట్రంక్ రోడ్డు ప్రక్కన వుంది. జరీకి మంచి గిరాకీ వున్న వెంకటగిరి ఇక్కడికి 80 మైళ్లలో వుంటుంది.

పారిశ్రామిక వాడలోని స్థలం అవటంవలన విద్యుచ్ఛక్తి, నీరు సులభంగా లభ్యమవుతాయి.

జరీ ఉత్పత్తికి ముఖ్యంగా కావలసిన ముడి వస్తువులు రాగి, వెండి, బంగారం, అసలు పట్టు, కృత్రిమపట్టు, రసాయనాలు అవసరం. వీనిని సంపాదించటం కష్టంకాదు.

ఈ కర్మాగారం సంవత్సరానికి 1830 కిలోగ్రాముల జరీ దారాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీని విలువ రు 12 లక్షల వరకు వుంటుంది. ఈ ప్రమాణం యూనిట్ ద్వారా సంవత్సరానికి కనీసం రు 54 వేలు లాభం వుంటుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. నెల్లూరులో ఉత్పత్తి అయ్యే జరీకి మంచి మార్కెట్ రాష్ట్రంలో వుండటమే గాక జరీ అవసరాలకు రాష్ట్రం సూరత్‌పై ఆధారపడటం తప్పుతుంది. జరీని, చీరెలు, దోవతులు, చోళీ వస్త్రాలు, ఉత్తరీయాలు అంచులకు, నేతలోనూ వాడతారు. కొంత మంది జరీ చేనేత వస్త్రాలనే వాడుతారు. పండుగలు,పెళ్లిళ్లకు జరీ దుస్తులు అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో 5 లక్షల మగ్గాలపైన ఆధారపడిన 25 లక్షలమంది రు. 50 లక్షల విలువగలజరీని వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో రు 30 కోట్ల విలువగల చేనేత వస్త్రాలు ఉత్పత్తి అవుతున్నాయి.

ఒక్క సూరత్‌లో తప్ప మరెక్కడా జరీ ఉత్పత్తి లేదు. కొన్ని సమయాల్లో సకాలంలో సరసమైన దరకు జరీ లభించటం చేనేత వారికి కష్టంగా వుంటున్నది. ఇందు వలన చేనేత వస్త్రాలు విక్రయాలు దెబ్బ తింటున్నాయి. అదీగాక దాదాపు గుత్త ఉత్పత్తిగా వుంటున్నందున సూరత్ జరీకి ధరకూడా అధికంగా వుంటున్నది.

చేనేతవారికి జరిని సప్లయిచేసే నిమిత్తం తమిళనాడు, వైమూరులాంటి దక్షిణాది రాష్ట్రాలలో యత్నాలు జరుగుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో జరీవాడకం తమిళనాడుతో దాదాపు సమానంగా వుంటున్నది. రాష్ట్రంలోజరీవాడేకేంద్రాలు 23 వున్నాయి. వీటిలో వెంకటగిరి, గద్వాల, ధర్మవరం పెద్ద కేంద్రాలు.

సుబ్బారెడ్డికి తిరిగి సభాపతి పదవి?

కొత్త కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. ల కృషి

కర్నూలు, నవంబరు 23 : శాసనసభాపతిగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని తిరిగి ఎన్నిక చేయాలని అధికార కాంగ్రెసు సభ్యులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే అసలు సభాపతి ఎన్నిక ఈ సమావేశంలో జరుగకపోవచ్చునని కూడా భావిస్తున్నాను.

రాబోవు మంత్రివర్గం విస్తరణలో శ్రీ బి.వి. సుబ్బారెడ్డిని మంత్రిగా నియమించవలసిందిగా కొందరు ముఖ్యమంత్రివద్దకు రాయబారం వెళ్లారు.

అయితే శ్రీ సుబ్బారెడ్డి మధ్యప్రదేశ్ గవర్నరుగా జనవరిలో నియమింపబడగలరన్నవార్తలు కూడా వినవస్తున్నాయి.

రాబోయే మంత్రివర్గం విస్తరణలో రాయలసీమ జిల్లాలనుండి ముస్లిం ప్రతినిధిగా శ్రీ ఎస్. బి. నాబ్ సాహెబ్‌ను మంత్రి వర్గంలోకి తీసుకోవలసిందిగా సంధ్యాలమంచి కొందరు ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్లారు. (స్వ.వి)

గ్రామీణ సహకార సంఘాలచే రైతులవద్ద ధాన్యం కొనుగోలు

కేంద్ర మంత్రి షిండేకు నలుగురు రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ నాయకుల సూచన

న్యూఢిల్లీ నవంబర్ 23 రైతులవద్ద అమితంగాఉన్న ధాన్యంనిల్వలను రైతులనుంచి కొనడానికి గ్రామాలలోని సహకారసంఘాలకు లైసెన్సు ఇవ్వాలని కేంద్ర ఆహార, వ్యవసాయ సహాయమంత్రి శ్రీ షిండేకు సంస్థాకాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నలుగురు సూచించారు.

సంస్థా కాంగ్రెస్ ఎ.ఐ.సి.సి. కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ పి.వెంకటసుబ్బయ్య, శ్రీయుతులు టి. వి. ఎస్. చలపతిరావు, ఎస్. ఎ. ఆర్. జి. నరసింహారావు, బి. శ్రీమన్నారాయణ నిన్న శ్రీ షిండేకు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ, గత ఏడాది తుఫాన్ దెబ్బతన్న ధాన్యానికి, ప్రస్తుత ఖరీఫ్, రాబీ పంటలకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలు రైతులకు పూర్తిగా అందాలని కోరారు.

రైతులనుంచి ధాన్యం కొనడానికి ఆహార సంస్థ నిర్ణయించిన ప్రమాణాలను రైతులకు అన్యాయం జరగడానికి తావు లేకుండా ఉండేటట్లు తిరిగి రూపొందించాలని యీ పత్రంలో పేర్కొన్నారు.

సంధ్యాలలో కాని స్టేబుల్‌కు ప్రధాన అవార్డు

కర్నూలు, నవంబరు 23 : 1968 మే 4వ తేదీన నంధ్యాల పట్టణ పోలీసు కాని స్టేబులు శ్రీ వెంకటయ్య అగ్ని ప్రమాదంలో ఒక స్త్రీని బాలుని రక్షించినందులకు ప్రధాని అవార్డును సిమ్లాలో పొందారు.

శ్రీ వెంకటయ్య తన ప్రాణాలను లెక్కచేయకుండా వారిని రక్షించినందులకు ప్రధాని అవార్డును బహూకరించారని జిల్లా పోలీసు అధికారి శ్రీ పి. వి. రంగయ్య నాయుడు తెలియ జేశారు. (స్వ. వి)

సిరిసంపదలకు నిత్య సంతోషానికి

ఢిల్లీ లాటరీ టిక్కెట్లు కొనండి

బహుమతుల వివరం:

1,00,000 మొదటి బహుమతి (అన్ని సీరిస్‌లకు ఒకే విధము)

20,000 రెండవ బహుమతి

10,000 మూడవ బహుమతి

మరియు ఇంకా యెన్నో బహుమతులు గలవు.

డ్రా తేదీ 27-11-1970

టిక్కెట్లు లభించు స్థలములు:

సూతన్ బుక్ డిపో, C/o. జెయిన్ గెస్ట్ హౌస్, నెం. 4, భగత్‌సింగ్ మార్కెట్, న్యూఢిల్లీ—1.

ఎస్. సుగల్‌చంద్ జెయిన్ & కంపెనీ, చీఫ్ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ స్టేట్స్ లాటరీ టిక్కెట్స్, 320, ట్రిప్లికేన్ హై రోడ్, మద్రాస్—5. ఫోన్: 81260.

ప్రైమా

సిలెండర్ ప్రింటింగ్ మెషీన్‌లు చక్కని ముద్రణకు



* దిట్టమైన ఫ్రేమ్ * రిట్ ఫ్లాట్ బెడ్
* ఖచితమైన గ్రిండ్ సిలెండర్
15"x20", 17"x27"
మరియు 20"x30" సైజులలో కలవు

పారమ్‌లు, పుస్తకాలు, లెడ్జర్లు, ఇతరరకాల అచ్చువేతలన్నింటికీ ప్రైమా స్టాప్ సిలెండర్ ప్రింటింగ్ మెషీన్‌తో మీప్రెస్ చక్కగా అచ్చువేసి ఇవ్వగలదు.

అత్యధునాతనమైన డిజైన్ వల్ల. ఈ క్రింది ప్రత్యేకతల వల్ల తక్కువ వ్యవధిలో ఎక్కువ కాపీలు అచ్చు వేయడానికి వనరు మాత్రమేగాక ఎంతమాత్రం తిప్పలు పెట్టకుండా మెషీన్ పనిచేయగలదు.

తయారీదారులు:

ప్రింటింగ్ మెషినరీ & అలైడ్ ఎక్విప్‌మెంట్స్

టెక్నోప్రింట్ బిల్డింగ్స్, మద్రాసు-32

BP/PMA-1

అనందించండి
ఉత్కృష్టమైన తాజా సువాసన గల

పోల్సన్ ఫ్రెంచ్ కాఫీ

సంపూర్ణమైన సాంప్రదాయక రుచి గల కాఫీ
చికోరీ యొక్క సంపూర్ణ శక్తి కలది

బహుమాన కూపన్లను దగ్గర వుంచుకోండి.
ఉచిత బహుమాన పుస్తకము కోసం వ్రాయండి.

EA/1063/PL tel

ఎక్కువ
బరువును తోలండి

డన్‌లప్ హైవే

భారతదేశపు అత్యంత ప్రియమైన టైరు

DGC-30 TE